పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా



# “శివ్వాం-దళిత పోరాటం ఉద్ధృతం”

- -నాయకులను ముందస్తు హౌస్ అరెస్టులు
- -భారీ బందోబస్తుతో పోలీసుల మోహరింపు, ర్యాలీ అడ్డగింత
- -అరెస్టైన నాయకులను కొమరాడకి తరలింపు, విడుదల
- -నాయకులను చర్చలకు కలెక్టర్ పిలుపు
- -చర్చలతో శాంతించిన శివ్వాం పోరాటం

**పార్వతీపురం పెన్ పవర్ జూలై 29**

గరుగుబిల్లి మండలం శివ్వాం గ్రామ దళిత భూములకు న్యాయం చేయాలని, దళితులపై అమానుషంగా దాడికి పాల్పడిన పెత్తందారులను అరెస్టు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో గత 15 రోజులుగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న ప్రభుత్వం, ఉన్నత అధికారులు నేటికి స్పందించకపోవడంతో సోమవారం ఛలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం తలపెట్టారు. ఈ కార్యక్రమాన్ని విఫలం చేపట్టాలని ప్రభుత్వ పోలీస్ యంత్రాంగం ఆదివారం రాత్రి నుండి నాయకులను అరెస్టు చేసేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కోలక అవినాషను ఆదివారం రాత్రి తన ఇంటి వద్దనే నిర్బంధించారు. సోమవారం తెల్ల వారి జామున పాలకొండలో సిఐటియు నాయకులు డి. రమణారావును,



4

## కలెక్టర్ మారడంతో గిరిజనుల తలరాత మారలేదు

అభివృద్ధికి నోచుకోని దోమినిపుట్టు గ్రామం
సరైన రోడ్డు, విద్యుత్ సౌకర్యం లేక ప్రజల ఇక్కట్లు
ప్రభుత్వం వెంటనే స్పందించాలి
వైసిపి యువనాయకుడు గొల్లోరి దేవా.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 29**

స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన అభివృద్ధికి నోచుకోని గిరిజన గ్రామాలు. సరైన రోడ్డు, విద్యుత్ సౌకర్యం, కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేని ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు అధికారులు. ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇస్తారు ఎన్నికల తర్వాత ఓటు వేసిన ఓటరును మరిచిపోయే పరిస్థితి. గిరిజన ప్రాంతంలో నాయకులు, అదికారులు ఇచ్చిన హామీలు హామీలు గానే మిగిలి పొయ్యాయి. కలెక్టర్ మారడంతో గిరిజనుల తలరాత మారలేదు. అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో ఈ పరిస్థితి నెలకొంది. మారుమూల రంగబయలు, వనుగుమ్మ పంచాయతీ గిరి గ్రామాలలో ప్రజలు దయనీయ స్థితిలో జీవనం గడుపుతున్నారు. తన ప్రాంత గిరిజనుల దయనీయ పరిస్థితిని వైఎస్ఆర్సిపి యువ నాయకుడు గొల్లోరి దేవా పాత్రికేయులతో తెలిపిన వివరాల ప్రకారం... గత ప్రభుత్వ హయాంలో నూతనంగా జిల్లాలు ఏర్పాడినప్పుడు అల్లూరి సీతారామరాజు

తరువాయి 4లో..



## మండలంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**చింతపల్లి . జులై 29 పెన్ పవర్**

జిల్లా పంచాయతీ అధికారి మరియు డివిజనల్ పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలలో భాగంగా రెవెన్యూ సిబ్బంది మండలంలోని ఆయా పంచాయతీలలో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. మండలంలోని తమ్మంగుల, పెదబరడ పంచాయతీలతోపాటు గొందిపాకలు పంచాయతీలో సోమవారం నాడు పారిశుద్ధ్య పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. గొందిపాకల పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి కే పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పంచాయతీ సిబ్బందితో గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టారు. అందులో భాగంగా రహదారులను శుభ్రం

తరువాయి 4లో..



## చెరువును తలపిస్తున్న లోతుగెడ్డ జంక్షన్‌లోని రేషన్ దుకాణం

**చింతపల్లి జులై29 పెన్ పవర్**

అల్పపీడన ద్రోని ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పంట పొలాలు, మురుగు కాలువలే కాకుండా నివాస గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలు సైతం వర్షపు నీటిలో చిక్కాయి. రెండు రోజులుగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు వచ్చి వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రజలకు కాస్త ఉపశమనం లభించినట్లయింది. అయితే మండలంలోని పెదబరడ పంచాయతీ లోతుగెడ్డ జంక్షన్ గ్రామంలో గిరిజన సహకార సంస్థ వారి రేషన్ డి ఆర్ డిపో వద్ద వర్షపు నీరు నిల్వ ఉండి చెరువును తలపిస్తున్నా, నేటికీ అధికారులు చర్యలు చేపట్టక పోవడంతో ఆ పరిసరాలలో ఉన్న ఇళ్లన్నీ నేటికీ నీటితో నిండిపోయే ఉన్నాయి. వర్షపు నీరు ఎక్కువ మొత్తంలో నిల్వ ఉండిపోవడంతో, తమ ఇంటి గుమ్మం వరకూ నీరు చేరి, అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొందని, దాంతో పాటు ఎక్కువ రోజులపాటు నీరు నిల్వ ఉండటంతో దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమలు వృద్ధి చెంది రోగాల

తరువాయి 4లో..

## “గాదిగుమ్మి”లో ప్రమాదాల నివారణకై హెచ్చరిక బోర్డులు

### సిఐ, ఎస్ఐ లు హెచ్చరిక జారీ



**కొయ్యూరు,పెన్ పవర్ జులై 28**

నిత్యం ప్రమాదాలకు చోటు చేసుకుంటున్న వలసంపేట “గాది గుమ్మి జలపాతం “ వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను పోలీసులు ఏర్పాటు చేశారు. ఈ మేరకు కొయ్యూరు సీఐ పి. వెంకటరమణ, ఎస్ ఐ రామకృష్ణ ల ఆధ్వర్యంలో సోమవారం గాది గుమ్మి జలపాతం ను సందర్శించి అక్కడ జలపాతం వద్ద చోటు చేసుకున్న నీటి ప్రవాహ ఉధృతి పై పరిశీలించారు. ఈ జలపాతం వద్ద గత ఇరవై ఏళ్ళు గా దాదాపు 35మంది మృత్యువు పాలైన సంఘటనలు నమోదు అయిన నేపథ్యంలో

తరువాయి 4లో..



## జోన్ 4లో “అ”సౌకర్యానికి చింతిస్తున్నాం

టాక్స్ పేయర్స్ కు ఆ”సౌకర్యం” -జనరేటర్ కు డీజిల్ కొరత
యు పి ఎస్ లేక ఉన్నవి పనిచేయక చేసేపనిలో జాప్యం
తుప్పు పట్టిన కుర్చీలు, పాత ఏసీలతో సౌకర్యం స్వాగతం



**విశాఖ తూర్పు పెన్ పవర్ జూలై 29**

మహా విశాఖ నగరపాలక సంస్థ జోన్ 4 కార్యాలయం పలు సమస్యలకు నిలయంగా మారింది. నగర నడిబొడ్డులో గల నగరపాలక సంస్థ జోన్ 4 కార్యాలయం రెవెన్యూ పరంగా వినియోగదారులతో నిత్యం రద్దీగా ఉంటుంది. కనీస సౌకర్యాలు కల్పించడంలో జీవీఎంసీ అధికారులు విఫలం చెందారని చెప్పుకోవచ్చు. వివరాల్లోకివెళ్లితే నగరంలో గల జీవీఎంసీ జోన్ గల ప్రతీ కార్యాలయాలకు 50 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇదిలా ఉండగా జోన్ 4 కార్యాలయంలో విద్యుత్ సరఫరా నిలిచినట్లయితే శిధిలవస్తలో ఉన్న జనరేటర్ కు డీజిల్ కొనలేని పరిస్థితుల్లో జివిఎంసి

తరువాయి 4లో..

మూడవ పేజీ తరువాయి

# "శివ్వాం దళిత పోరాటం ఉధృతం"

సాలూరులో ఎన్.వై.నాయుడును, కొమరాడలో కొల్లి సాంబమూర్తిని వాళ్ల ఇళ్ల వద్దనే పోలీసులు నిర్బంధించారు. అయినప్పటికీ కార్యక్రమాన్ని విజయవంతం చేపట్టాలని కంకణం కట్టుకున్న నాయకులు కార్యకర్తలు అనేక నిర్బంధాన్ని ఎదుర్కొని పార్వతీపురం ఆర్టిసి కాంప్లెక్స్ వద్దకు చేరుకున్నారు. కాంప్లెక్స్ నుండి ర్యాలీ ప్రారంభం కాగానే సిఐటియు జిల్లా కార్యదర్శి వై. మన్మధరావుని పోలీసులు బలవంతంగా లాక్కుంటూ అరెస్టు చేసి టౌన్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ధర్నాకు అనుమతి లేదని కాంప్లెక్స్ వద్ద అరెస్టులకు ప్రయత్నించిన పోలీసులను ఎదురుకొని నాయకులు ర్యాలీని మెయిన్ రోడ్డు గుండా నడిపించారు. ర్యాలీని అడ్డుకునేందుకు చర్చి జంక్షన్ వద్ద భారీ బందోబస్తులతో పోలీసులు అడ్డుకున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా కౌన్సిల్ సభ్యులు గంగారాపు సింహాచలం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. కృష్ణమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగనాయుడు, గిరిజన సంఘం నాయకులు ఎం.తిరుపతిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, సీఐటీయూ నాయకులు వి. ఇందిరా, ఐద్వా నాయకులు రెడ్డి శ్రీదేవి గిరిజన సంఘం నాయుకులు పి. రాము, ఎస్ఎఫ్ఐ నాయకులు పండు, అఖిల్, డేవిడ్, రాజశేఖర్, సింహాచలం, సిపిఐ, సిపిఐఎంఎల్ మరియు ప్రజాసంఘాల నాయకులను తదితరులను బలవంతంగా లాక్కుంటూ అరెస్టు చేసి వ్యానులో కొమరాడ పోలీస్ స్టేషన్ కు తరలించారు. మిగిలిన ప్రజా సంఘాల నాయకులు కలక్టర్ కార్యాలయము వద్ద బైఠాయించారు. అరస్టు చేసిన నాయుకులను విడుదల చేయాలి భూ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అడిషనల్ ఎస్పీ ఆందోళన కారులు వద్దకు ఆర్డిఓను రప్పించారు, ఈ ఉధృత పరిస్థితిని తెలుసుకున్న కలెక్టర్ శ్యాంప్రసాద్ నాయకులను చర్చలకు తీసుకురావాలని పోలీసులకు తెలపడంతో నాయకులను మాత్రమే తిరిగి కలెక్టరేట్ కు తీసుకువెళ్లారు. ఆర్డిఓ జెసి గార్లతో చర్చలు జరపాలని తెలపడంతో, నాయకులు క్షుణ్ణంగా వివరించి పరిస్థితిని తెలిపారు. సమస్య పరిష్కారం కొరకు 15 రోజులు గడువు కావాలని అధికారులు కోరగా, అనంతరం పరిష్కారం కానీయెడల ఆందోళన మరింత ఉధృతంగా ఉంటుందని నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాధింపబడుతున్న వారిని అరెస్టు చేయకుండా బాధితులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యితమని, ఈ కర్కశమైన దానిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రెవెన్యూ అధికారులు దళారుల పక్షాన కొమ్ము కాస్తుండడం దారుణమని, వెంటనే ఈ చర్యను అరికట్టాలని, దళితుల భూ పోరాటానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ అధికారులు మోసపూరిత వైఖరిని వ్యవహరిస్తున్నారని గతంలో ఇచ్చిన మాట ప్రకారంగా న్యాయం చేకూరుస్తారని నమ్మబలికి మోసం చేశారని, బాధితులకు న్యాయం చేకూర్చకపోవడంతో 15 రోజులు దీక్షలు చేపట్టిన కనీసం అధికారులు స్పందించకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. కలెక్టర్ సర్వేనెంబర్ 102 కి సర్వే నంబర్లు 20 - 30 మధ్య ఉన్న దూరం చూడాలని, జిరాయితి భూమి సర్వే నెంబర్ 102 కి తెచ్చిన ఇంజక్షన్ డి.పట్టా భూమికి ఎలా వర్తిస్తుందో ఒకసారి ఆలోచింప చేయాలని న్యాయంగా ఉంటే భూమిని వదిలేస్తామని సవాల్ ఇసిరారు. అనంతరం కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ శివ్వాంలో దళితులకు డి. పట్టాలిచ్చి 50 సంవత్సరాలు అవుతున్న దానిపైన నకిలీ ఇంజక్షన్ సూటు కోర్టును తప్పుదోవ పట్టించి తెచ్చిన పెత్తందారులు దళితులు సాగు చేస్తున్న భూమి పైకి వెళ్లి దళితులపై దాడి చేశారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వెంటనే రెవెన్యూ అధికారులు శివ్వాం దళితుల భూమి దళితులకు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే సివ్వాం దళితులపై దాడి చేసి, తిట్టి కొట్టిన పెత్తందారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి పోలీసులు అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు జిల్లాలో పేదలు సాగు చేస్తున్న భూములకు డి.పట్టాలు ఇవ్వాలని, పట్టాలిచ్చి భూములు అప్పజెప్పని భూములు గిరిజనులకు, దళితులకు అప్పజెప్పాలని అన్యాక్రాంతమై పెత్తందార్లు చేతుల్లో ఉన్న భూములు వెంటనే తిరిగి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గొర్లి వెంకటరమణ, బి. సూరిబాబు, పి.వెంకటస్వామి, అధిక సంఖ్యలో బాధిత గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

చెరువును తలపిస్తున్న లోతుగెడ్డ జంక్షన్‌లోని

# రేషన్ దుకాణం





పాలవుతున్నామని పరిసర గృహాలలో ఉంటున్న కుటుంబాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి 516ఈ నిర్మాణంలో భాగంగా గ్రామానికి మధ్యలో ఎక్కువ ఎత్తులో రహదారిని నిర్మించి వాటికి ఎత్తయిన మురుగు కాలువలు ఏర్పాటు చేశారని, కానీ ఆ కాలువలకు కల్వర్టు లేకపోవడంతో ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వర్షపు, మురుగు నీరు కాలువలలోకి వెళ్లకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామం పొడవునా మురుగు కాలువలు ఉన్నా, అవి ఎత్తులో ఉండడంతో కొండ ప్రాంతానికి దిగువన ఉన్న ప్రాంతంలో కొండ నుంచి వచ్చే ఊటనీరు మురుగు కాలువల లోకి వెళ్లలేక ఒక దగ్గరే స్తంభించి పోయిందని, ముఖ్యంగా రేషన్ దుకాణం వద్ద ఈ పరిస్థితి నెలకొందని గ్రామస్తులు అంటున్నారు. రేషన్ దుకాణం వద్ద నీరు చేరడంతో గోదాము నుంచి నిత్యావసర సరుకులు రేషన్ దుకాణానికి చేరవేసే పరిస్థితి లేకుండా పోయిందని జిసిసి సేల్స్ మేన్ పీ నెహ్రూ బాబు వాపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టులో ఇవ్వాల్సిన రేషన్ సరుకులు ఈ పాటికే గోదాము నుంచి తమ దుకాణానికి రావాల్సి ఉందని, అయితే దుకాణం చుట్టూ నీరు చేరడంతో సరుకులను దుకాణానికి తరలించడం వీలుకాలే దన్నారు. మోటార్ల సహాయంతో నీరుని తోడించే ప్రయత్నం చేసినప్పటికీ, కొండ నుంచి వస్తున్న ఊట నీరు కారణంగా మరలా అదే పరిస్థితి పునరావృతం అవుతుందన్నారు. సోమవారం తన సొంత నిధులతో జాతీయ రహదారికి నిర్మించిన డ్రైనేజీ గోడను డ్రిల్లింగ్ మిషన్ సహాయంతో రంధ్రం చేయించానని, ఐనప్పటికీ పూర్తిస్థాయిలో నీరు వెళ్లడం లేదన్నారు. రేషన్ దుకాణానికి ఆనుకుని పెద్ద పెద్ద వృక్షాలు ఉన్నాయని, నీరు నిలువ ఉండడం వల్ల నేల పూర్తిగా తడిసి వృక్షాలు కూలిపోయేలా ఉన్నాయని, జిసిసి ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రేషన్ దుకాణానికి ఆనుకుని ఉన్న చెట్లను ప్రమాదం జరగక ముందే తొలగించాలని, నిల్వ ఉన్న నీరును తోడేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు రాబోయే రోజుల్లో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

కలెక్టర్ మారడంతో గిరిజనుల

# తలరాత మారలేదు

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఐఏఎస్ వారి హయంలో మారుమూల రంగబయలు, వనుగుమ్మ పంచాయితీ పరిధిలో గల గ్రామాలలో మంచి నీటి సమస్యల పరిష్కారం కొరకు ఐదు లక్షల రూపాయలు నిధులు కేటాయించారన్నారు. అదే మాదిరిగా మండల వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి వనుగుమ్మ పంచాయతీ పరిధిలో కరెంటు స్తంభాలు, వైర్లు, వీది లైట్లు మార్చాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించగా వాటి మరమ్మత్తుల కోసం సానుకూలంగా జిల్లా కలెక్టర్ స్పందించారని, అయితే కొద్ది రోజుల్లోనే జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బదిలీ కావడంతో ఇప్పటివరకు పనులన్నీ నిలిచిపోయాయన్నారు. వనుగుమ్మ పంచాయతీకి చెందిన దోమినిపుట్టు గ్రామంలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు విద్యుత్ స్తంభాలన్ని ఏ సమయానికి పడిపోతాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. భారీ వర్షాలకు కొర్ర చంప నివాసముండే ఇల్లు తడిచి గోడ కూలిపోయిందని, వంతాల దోసు ఇల్లు ఈదురు గాలిల బీభత్సానికి ఇంటి పైకప్పు రేకులు ఎగిరి కింద పడి పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు. ఇల్లు కూలి నష్టపోయిన కుటుంబాలకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు. ఈ భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. సంబంధింత అధికారులు వెంటనే స్పందించి గ్రామాలలో పర్యటించి బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయితే ప్రజల సమస్య పై నిరంతరం పోరాడుతూ, మారుమూల ప్రాంతంలో గిరిజనులకు ఏ ఇబ్బంది వచ్చిన దేవా ముందుంటున్నారని, సౌమ్యుడని ఆ ప్రాంత వాసులు కొనియాడుతున్నారు.

# జోన్ 4లో "అ"సౌకర్యానికి చింతిస్తున్నాం











ఉందంటే దానికి కారణం ఎవరు! సమన్వయ లోపమా సహకారలోపమా! ఈ విషయమై అధికారులను పెన్ పవర్ సంప్రదించగా పొంతన లేని సమాధానాలు చెప్తున్నారు. విచిత్రం ఏమీటంటే జోన్ 4 కార్యాలయంలో ఒక జనరేటర్ ఉన్న విషయం కూడా కొంతమంది సిబ్బందికి తెలియదు ఉన్న జనరేటర్ పనిచేస్తుందో లేదో కూడా తెలియని స్థితిలో యంత్రాంగం ఉంది. నిత్యం టాక్స్ పేయర్స్ తో రద్దీగా ఉండే సౌకర్యం వినియోగదారులకు సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైంది.నగదును భద్రపరిచే కనీస సౌకర్యాలు కూడా ఈ సౌకర్యం లో లేవు. వినియోగదారులు కూర్చునేందుకు తుప్పు పట్టిన బెంచీలు అపరిశుభ్ర వాతావరణంలో త్రాగునీరు, పనిచేయని సీలింగ్ ఫ్యాన్లు పాత ఏసీలు తో అవస్థలు పడుతుంటే అధికారులకు కొత్త ఏసీ సౌకర్యం పొందుతున్నారు. ముఖ్యంగా కంప్యూటర్లు కు విద్యుత్ సరఫరా ఆగిపోయిన సమయంలో కంప్యూటర్లు షట్ డౌన్ అవుతున్నాయి ఇదిలా ఉండగా అకస్మాత్తుగా విద్యుత్ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో కంప్యూటర్లు తిరిగి పునర్ ప్రారంభించడానికి చాలా సమయం పడుతుంది అని దానివలన వినియోగదారులు అసహనానికి లోనవుతున్నారని కొందరు వినియోగదారులు పెన్ పవర్ కు తెలియజేశారు.ఇంత పెద్ద వ్యవస్థలో కనీసం యుపిఎస్ లు జనరేటర్ కు డీజిల్ ఆయిల్ కూడా లేకపోవడం అధికారుల పనితీరు పట్ల వినియోగదారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై అధికారుల వివరణ కోరగా చిన్నచిన్న సమస్యలు ఉన్నది వాస్తవమేనని అధికారులతో మాట్లాడి చర్యలు చేపడతామని జోన్ 4 సూపరిండెంట్ చంద్రశేఖర్ తెలియజేశారు.

"గాదిగుమ్మి"లో ప్రమాదాల నివారణకై

# హెచ్చరిక బోర్డులు

ఇలాంటి గెడ్డ ఉధృతం సందర్భంగా ఎవరైనా గెడ్డ లో దిగే ప్రయత్నం చేస్తే ప్రమాదం పొంచిఉన్న పరిస్థితి పై ముందుస్తూ హెచ్చరిక గా ఇక్కడ ఈ బోర్డు లను ఏర్పాటు చేసినట్టు సిఐ వెంకటరమణ, ఎస్ ఐ రామకృష్ణ లు ఈ ప్రకటన లో పేర్కొన్నారు. ఇటీవల గెడ్డ దిగి ప్రమాదానికి గురైన యువకుని దుర్ఘటన పునః రావతం కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ ప్రమాద హెచ్చరిక బోర్డులు అమర్చినట్టు వారు తెలిపారు.

# మండలంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

చేయడం, చెత్తాచెదారాలను తొలగించడం, పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాళ్లను వేయడం వంటివి నిర్వహించారు. అంతేకాకుండా గ్రామస్తులకు ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలనీ, వేడిగా ఉన్న ఆహార పదార్థాలతో పాటు, కాచి మరగబెట్టిన వేడి నీటిని మాత్రమే సేవించాలని సూచిస్తూ, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

# కూటమి ప్రభుత్వంలో మహిళలకు భద్రత కరువు

వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జులై 29:** రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి హత్యా రాజకీయాలు పెరిగిపోతున్నాయని మహిళలకు కనీస భద్రత కూడా కరువైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి పెరిగిపోతున్న దాడుల నేపథ్యంలో పాడేరులోని ఆమె క్యాంపు కార్యాలయంలోని అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగంతో కలిసి సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతి భద్రతల నేపథ్యంలో ప్రభుత్వ తీరుపై ఆమె మండిపడ్డారు. కక్షపూరిత ధోరణిలో ప్రభుత్వం వ్యవహరిస్తుందని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.టిడిపి,జనసేన, బిజెపి వారికి ఓటు వేయలేదన్న ఒకే ఒక కారణంతో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు,నాయకులపై కేసులు బనాయిస్తున్నారని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఒకపక్క టిడిపి, జనసేన, బిజెపి నాయకులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పై దాడి చేస్తూ ప్రతిగా బాధితులపైనే కేసులు బనాయించడం విడ్డూరంగా ఉందన్నారు.రాష్ట్రంలో ఏదో ఒక మూలన అత్యాచారాలు, దౌర్జన్యాలు జరుగుతున్న వార్తలు వస్తూనే ఉన్నాయన్నారు.వినుకొండలో వైఎస్ఆర్సిపి కార్యకర్త రషీద్ హత్య దీనికి ప్రధాన సాక్ష్యం అన్నారు.రాష్ట్రంలో ఇంత దారుణమైన హత్య రాజకీయాలు,చిన్న పిల్లలు, మహిళలపై దాడులు జరుగుతున్నా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గాని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గానీ హోం మంత్రి అనిత గానీ కనీసం స్పందించకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. అందరికీ రక్షణగా నిలవాల్సిన పోలీస్ వ్యవస్థను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంపైనా, సుపరిపాలన అందించడంపైనా దృష్టి పెట్టకుండా కక్షపూరిత రాజకీయాలకు ఈ ప్రభుత్వం తెర తీయడం అనేది సరైన విధానం కాదన్నారు.కూటమి ప్రభుత్వ తీరు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టే లాంటిదని సమాజం హర్షించదగ్గది కాదని చెప్పారు. ప్రజలంతా సుపరిపాలన అందిస్తారని ఉద్దేశంతో ఓట్లు వేసి గెలిపించిన ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టకుండా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పెట్టడం వెనుక ఆంతర్యం ఏంటని భాగ్యలక్ష్మి ప్రశ్నించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సి వస్తుందనే భావనతోనే ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ ను ప్రవేశపెట్టారని సూపర్ సిక్స్ అమలు నుంచి తప్పించుకునేందుకే ఈ ఎత్తుగాడని ఆమె విమర్శించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు 2019లో రాష్ట్రానికి ఎటువంటి ఆదాయం లేని సమయంలోనే తాము ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేసి చూపించగలిగామని కానీ ఈరోజు కేంద్ర నుంచి రాష్ట్రానికి రావలసిన ఆరువేల కోట్ల రూపాయలతో పాటు రాష్ట్రానికి రూ.7000 కోట్ల వరకు ఆదాయం ఉన్నా పూర్తిస్థాయి బడ్జెట్ ని ఎందుకు ప్రవేశపెట్టలేకపోయిందన్నారు. పాలనలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె ఘంటపదంగా చెప్పారు. తాము అమ్మఒడి పథకం కింద తల్లుల ఖాతాల్లో ఆర్థిక సాయం అందిస్తే ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి ఏడాదికి రూ.15 వేలు చొప్పున అందిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీను ఇప్పటివరకు ఎందుకు నిలబెట్టుకోలేదన్నారు.జీవో నెంబర్ 29 ని ఇచ్చి తల్లికి వందనం కింద ఏడాదికి కేవలం రూ.15000 మాత్రమే తల్లికి అందిస్తామని చెప్పిన వ్యక్తులు మళ్లీ మాట మార్చి తాము జీవోనే ఇవ్వడం లేదని చెప్పారన్నారు. ఇప్పటివరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఎందుకు అమలు చేయడంలో వైఫల్యం చెందారన్నారు. వరి నాట్లు వేసుకునేందుకు రైతులంతా సిద్ధంగా ఉన్నా ఎన్నికల్లో ప్రతి అన్నదాతకు ఏడాదికి రూ.20,000 పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పిన కూటమి నేతలు ఇప్పటి వరకు ఆమెను ఎందుకు నెరవేర్చలేదని నిలదీశారు. ఉద్యోగాల కల్పించకపోతే నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పినటువంటి కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు నిరుద్యోగులకు ఏం చేస్తారన్నది కూడా స్పష్టత ఇవ్వలేకపోవడం దురదృష్టకరమన్నారు.20 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఏడాదికి నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉందని కానీ ఇప్పటివరకు దాని గురించి అతిగతి లేదన్నారు. మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు విషయంలోనూ తల్లికి వందనం విషయంలోనూ మంత్రులు నాదెండ్ల మనోహర్, నారా లోకేష్ సభలో ఇచ్చిన సమాధానం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రణాళికలు వేసుకోకుండా ఎన్నికల్లో ఏవిధంగా హామీ ఇచ్చారని ప్రశ్నించారు. అధికారంలోకి రావడం కోసం ప్రజల్ని ఇంతగా మోసం చేశారని ఆమె విమర్శించారు. తాను కూటమితో కలిసి వెళ్లినా ఒంటరిగా వెళ్లినా ప్రజలకు అన్యాయం జరిగితే ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ ఈరోజు మేనిఫెస్టో అమలు చేయకపోవడంపై ఖచ్చితంగా ప్రశ్నించాలని భాగ్యలక్ష్మి సూచించారు.ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో అమరావతికి రూ.15 వేల కోట్ల రూపాయలు అప్పుగా ఇస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వాన్ని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పొగడ్తలతో ముంచెత్తుతున్నారన్నారు. బీహార్ తరహాలో మనకేమీ ఉచితంగా రూవ15 వేల కోట్లు ఇవ్వలేదని అప్పుగా ఇస్తుంటే పొగడ్తలు ఏంటని ఆమె విమర్శించారు.2014 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు శాశ్వత రాజధాని నిర్మాణం చేపట్టకుండా తాత్కాలిక నిర్మాణాలు దేనికోసం చేపట్టారని నిలదీశారు.పదేళ్లు హైదరాబాదు ఉమ్మడి రాజధానిగా ఉన్నా హుటాహుటిన ఎందుకు అమరావతి తరలిరావాల్సి వచ్చిందన్న, ప్రశ్నలకు పోలవరం నిర్మాణం ఎందుకు పూర్తి చేయలేకపోయారన్నదానికి చంద్రబాబు కూటమి నేతలు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి గారు రూ.14 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని శ్రీలంకగా మార్చేశారని ఎన్నికల్లో తప్పుడు ప్రచారం చేయించిన చంద్రబాబు నాయుడు ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ చేత పది లక్షలకు తగ్గించారని చెప్పారు. వాస్తవలెక్కలను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారని జగన్మోహన్ రెడ్డి కేవలం రూ1.77 వేల కోట్లు మాత్రం అప్పు చేస్తే చంద్రబాబు నాయుడు గారు రూ.2.64 వేల కోట్ల అప్పు చేశారని స్వయంగా ప్రకటించారని అందువల్ల వాస్తవాలను ప్రజల గమనించాలన్నారు.కూటమి అధికారంలోకి వస్తే వాలంటీర్లకు 10,000 జీతం ఇస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకోకుండా కనీసం వాలంటీర్ వ్యవస్థను ఏం చేస్తారన్న విషయంపై కూడా ఇప్పటివరకు స్పష్టత ఎందుకు ఇవ్వలేదన్నారు. గతంలో వరదలు వచ్చిన సమయంలో రంపచోడవరంలో వాలంటీర్ వ్యవస్థ సహకారంతో వాటిని ఎలా ఎదుర్కొన్నామన్న విషయాన్ని వివరించారు. ఈ రోజు ఆ వ్యవస్థ లేకపోవడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ ని అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఈరోజు ఎందుకు భయమేస్తుందో చెప్పాలన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాలని ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు తరఫున వారి గొంతుకై నిలుస్తుందని భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు.

### జర్రేల పంచాయితిలో

# డస్ట్ బిన్ పంపిణి

**-జర్రేల పంచాయితి సర్పంచ్ బొరగం భాగ్యవతి**





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై, 29**

ముంచంగిపుట్టు మండలం, జర్రేల పంచాయితీలో గల గ్రామాలకు డస్ట్ బిన్ పంపిణీ చేసినట్టు జర్రేల సర్పంచ్ బొరగం భాగ్యవతి అన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో గల జర్రేల దేగలుపుట్టు,సెల్లుంపుట్టు, కంగువీది, చిడిపుట్టు, మండిబ మొత్తం 16 గ్రామాలలో కూడ ప్రభుత్వం మంజూరు చేసిన డస్ట్ బిన్ పంచాయతి కార్యదర్శి సింహాచలంతో కలసి పంపిణి చేశామన్నారు. పంచాయతి ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలని ప్రజలను కోరారు. పరిశుభ్రంగా ఉంటే అనారోగ్యాలు దరిచేరవని, ఆరోగ్యమే మహాభాగ్యము అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పరిధిలో గల వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.





## ఘనంగా ఎంపీ భరత్ జన్మదిన వేడుకలు

**విశాఖ సిటీ పెన్‌పవర్ జూలై 29**

విశాఖ లోక్ సభ సభ్యులు భరత్ జన్మదినోత్స వం సందర్భంగా సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అధ్యక్షతన జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి .ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది తొంబై ఐదు మంది రక్తదానం చేశారు ఈ కార్యక్ర మంలో దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సీతంరాజు సుధాకర్ అక్రమాని విజయ నిర్మల , జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాస్ రావు , గండి వంశీ గొంప సత్యనారా యణ కార్పొరేటర్లు, తదితర జిల్లా నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విశాఖ జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ని జీ.వీ.ఎం.సీ కమిషనర్ సంపత్ కుమార్ని కలసిన





## దక్షిణ నియోజర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ సిటీ, పెన్ పవర్ జూలై 29**

జనసేన పార్టీ అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సోమవారం విశా ఖ జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్నీ, జీ.వీ. ఎం.సీ కమిషనర్ సంపత్ కుమార్నీ మర్యాద పూర్వకం గా కలిసి శాలువా వేసి ,బొకే అందజేసి అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవ ర్గ అభివృద్ధికి సంబంధించిన పలు

# గాజువాక నియోజకవర్గ సర్వతోముకో అభివృద్ధికి నా మొదటి ప్రాధాన్యత: పల్లా

**గాజువాక పెన్ పవర్, జూలై 29**

గాజువాక నియోజకవర్గాన్ని అభివృద్ధి మరియు సంక్షేమ రంగాల్లో అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడం తన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు ఈరోజు 75 వ వార్డు దయాల్ నగర్ లోవలో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ. ఎన్నికలు ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలుపరిస్తానని చక్కటి ప్రణాళికతో . నియోజవర్గాన్ని అభివృద్ధి మరియు సంక్షేమ రంగాల్లో మోడల్ నియోజకవర్గానికి అన్నారు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో పంపిణీ చేసిన 296 ఇళ్ల పట్టాలపై క్రయవిక్రయాలు రిజిస్ట్రేషన్ హక్కులు కల్పిస్తామని అన్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ ధ్యేయంగా ప్రణాళికతో ముందుకు నడుస్తానని అన్నారు. ప్రజల సహకారంతో టోల్గేట్ తొలగించారని. దాని పైన ఎవరు



డ్రామాలాడినా రితి లో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగ లోవ లోను మరియు సంఘం పాకు వద్ద పెంటమాంబ అమ్మవారికి పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర ప్రజలు చల్లగా ఉండాలని తల్లిని కోరారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ వార్డు ప్రధాన కార్యదర్శి దువ్వి



శ్రీనివాసరావు ఇన్చార్జ్ బీఎఫ్ కొండబాబు. వార్డు అధ్యక్షుడు జాజులు గంగరాజు . పల్లా రమణ స్టీల్ టి ఎన్ టి సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి గ్రామ పెద్దలు బొడ్డు గోవిందా. లోకేష్. నారాయణ రావు. సంతోష్ .కాశి. బందారు నాగేష్ నాయుడు సత్యం నాయుడు.

# ప్రతి నెల 1 తారీఖున జీతాలు చెల్లించాలి



**గాజువాక పెన్ పవర్, జూలై 29**

విశాఖ స్టీల్ ఉద్యోగులకు ప్రతినెల 1వ తారీఖున జీతాలు చెల్లించాలని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి డిమాండ్ చేశారు. కార్యకర్తల సమావేశంలో యు రామస్వామి మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తారీకు జీతం చెల్లించడం యాజమాన్య కనీస బాధ్యత అని ఆయన అన్నారు. ఈ బాధ్యతను గాలికొదిలి యాజమాన్యం కరుణ కటాక్షాలతో జీతాలు చెల్లిస్తున్నాయని, చెప్పడమంటే ఎనకటికి ఎవడో ఆలికి అన్నం పెడుతున్నాను అన్న చందంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. సకాలంలో జీతాలు చెల్లించని కారణంగా బ్యాంకు లోనులపై డిఫాల్ట్ అవుతూ కార్మికులు తీవ్ర మనస్థాపానికి గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం తన వద్ద డబ్బు లేదని కార్మికులను మభ్యపెడుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఉద్యోగులకు వేతనాలు సకాలంలో చెల్లించకుండా, పి ఎఫ్, త్రిఫ్ట్ సొమ్ము జమచేయకుండ ఆ సొమ్మును యాజమాన్యం పెట్టుబడిగా వినియోగించుకోవడం దుర్మార్గం అని అధ్యక్షులు వై టి దాస్ అన్నారు. ప్రతి నెల 1 వ తేదీన జీతాలు చెలించాలి అనే ప్రధాన డిమాండ్ తో జులై 30 తేదీ స్టీల్ ప్లాంట్ ఈడి వర్క్స్ భవనం ఎదుట ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ధర్నా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. దీనిలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ఒకటో తారీకు జీతాలు ఇవ్వకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు కె గంగాధర్, నీలకంతం, బొంజు బాబు, శ్రీనివాసరెడ్డి, కొండబాబు, దుర్గాప్రసాద్, పెంటయ్య తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి ప్రభుత్వ తొలి ప్రాధాన్యం

### నాణ్యమైన విద్యా బోధన కోసం
### 16 వేల టీచర్ పోస్టుల భర్తీ
### విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు గర్వపడే లా ఉన్నత స్థాయికి చేరుకోవాలి
### భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**విశాఖ సిటీ పెన్ పవర్ జూలై 29**

విద్యా రంగానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, అందులో భాగంగానే 16,347 టీచర్ పోస్టుల భర్తీ ఫైల్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేశారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో భాగంగానే ఇంటర్ విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ పథకా న్ని పునరుద్ధరించామని వెల్లడించారు. భీమిలి జూనియర్ కాలేజీ విద్యార్థులకు సోమవారం ఉచిత టెస్ట్ పుస్తకాలు, నోట్ పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో 2 లక్షల మంది విద్యార్థులకు ఉచిత పుస్తకాలను అందిస్తున్నామని, వైసీపీ ప్రభుత్వం అర్థాంతరంగా నిలిపివేసిన ఈ పథకాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో తిరిగి అమలు చేస్తున్నామని పేర్కొ న్నారు. 2014-19 లో విద్యాశాఖ మంత్రిగా ఐ.ఐ. ఎం., పెట్రోలియం వంటి పది కేంద్రీయ విశ్వవిద్యాలయాలను రాష్ట్రానికి తీసుకువ చ్చానని చెప్పారు. వై సీ పీ. ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శిం చారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఇంటర్ విద్య కీలకమని, భవిష్యత్ లక్ష్యాలను ఈ దశలోనే నిర్దేశించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విజయం



సాధించడానికి కష్టపడడం ఒక్కటే మార్గమని, ప్రణాళిక ప్రకారం శిక్షణ తీసుకుంటే అనుకున్నది సాధించవచ్చున్నారు. కాలేజీలో ఉన్న అబ్దుల కలాం ప్రతిమను రోజూ చూస్తున్న విద్యార్థులు ఆయన్ని ఆదర్శంగా తీసుకుని చదువుకు అగ్రస్థానం ఇవ్వాలన్నారు. ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రులు గర్వ పడేలా చేయాలని, ఇదే కాలేజీ వేదిక మీద కూర్చుని భవిష్యత్ తరాలను నిర్దేశించే విధంగా ఎదగాలని హితబోధ చేశారు.టెక్నాలజీని కెరీర్ కోసమే వాడండి,ఏ దేశానికైనా విద్యార్థులే అసలైన సంపదని, యువతే భవిష్యత్ భారత దేశానికి వెన్నెముక అన్నారు. మొబైల్, కంప్యూ టర్ టెక్నాలజీని కెరీర్ కోసం వాడుకుని, బాధ్య త గల పౌరులుగా ఎదగాలని గంటా పిలుపుని చ్చారు. ప్రైవేట్ విద్యా సంస్థల కంటే ప్రభుత్వ విద్యాలయాల్లోనే ఉత్తమమైన టీచింగ్ ఫ్యాకల్టీ ఉంటుందని, తనతో పాటు అనేకమంది ప్రభు త్వ పాఠశాలల్లో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకున్నామని తెలిపారు. నూరు శాతం ఫలి తాలు సాధించి కాలేజీకి మంచి పేరు తీసుకురా వాలన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ సూర్యప్రసాద్, కూటమి నాయకులు కోరాడ రాజబాబు, పంచ కర్ల సందీప్, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పి.జి.ఆర్.ఎస్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

### వృద్ధుల పట్ల మర్యాదగా నడుచుకోవాలి
### అర్జీదారుల నుండి 250 వినతుల స్వీకరణ
### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**విశాఖ సిటి పెన్ పవర్ జూలై 29**

ప్రజా సమస్యల పరిష్కార దిశగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికజ(పిజిఆర్ఎస్) కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాల ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. అర్జీదారుల నుంచి స్వీకరించే వినతులపై తక్షణ పరిష్కారానికి అధి కారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ముఖ్యంగా సమస్యతో వచ్చిన వృద్ధుల పట్ల అధికారులు, దిగువ స్థాయి సిబ్బంది అమర్యా దగా ప్రవర్తిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఇకపై అటువంటివి పునరావృతం కారాదని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రులు, కార్యాలయాలకు సమస్యతో విచ్చేసే వృద్ధులతో మర్యాద పూర్వకంగా నడుచుకుంటూ, వారిని కూర్చోబెట్టి సావధానంగా విని సమస్యను పరి . ష్కరించాలని సూచించారు. ఇది ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి వర్తిస్తుందని, ఆ దిశగా అధికా రులు,దిగువ స్థాయి సిబ్బంది నడుచు







కోవాలని కలెక్టర్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాల యసమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షత న జరిగింది. అందులో భాగంగా ప్రజల నుంచి 250 వినతులను స్వీకరించిన కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు మార్గదర్శకాలు, సూచ నలు జారీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, కావున జిల్లా స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని పిలుపుని చ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అ త్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందున తొలి ప్రాధాన్యతను ఇస్తూ, నాణ్యమైన పరిష్కా రాన్ని చూపాలన్నారు. అర్జీదారు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండాలని, అసంతృప్తితో రీ-ఓపెన్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల ని చెప్పారు. కాగా సోమవారం నిర్వహించిన పీ.జీ.ఆర్.ఎస్ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించి 79, జి.వి.ఎం.సి సంబంధించి 73, పోలీసు శాఖకు సంబంధించి 21, ఇతర శాఖలకు సంబంధించి 77 వెరసి 250 విజ్ఞప్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూ ర్ అశోక్, ప్రత్యేక ఉప కలెక్టర్ టి.సీతారామ మూర్తి, రెవిన్యూ డివిజనల్ అధికారి డి.హుస్సే న్ సాహెబ్, జీవీఎంసీ, పోలీస్ అధికారులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మనసున్న మారాజులకు నమస్కారం

### అద్వితీయ సినీ గాయక స్వర శిల్పి ఘంటసాల అభిమానులకు అభివాదం
### మహానుభావులు అందరికీ కళాభివందనములు



**విశాఖ సిటి పెన్ పవర్ జూలై 29**

సినీ రంగ వైతాళికులు స్వర కర్త అపూర్వ గాయకులు ఘంటసాల జీవితాన్ని వెండి తెరపై ఆవిష్కరించిన ప్రయత్నం ఘంటసాల సినిమా. నగరంలోనిరంగసాయి మీడియా,బాదంగీర్ సాయి, ఘంటసాల ఆరాధకుల సమూహం ప్రతినిధి డాక్టర్ యస్.రహమతుల్లా ఆధ్వర్యం లో ఘంటసాల ( బయోపిక్ ) దిగ్రేట్ తెలుగు సినిమా ను ప్రివ్యూషో ను విశాఖపట్నం-సంగం శరత్ థియేటర్ కాంప్లెక్స్ లో శరత్ థియేటర్ నందుఆగస్టు 4వ తేదీ, ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రదర్శిస్తున్నారు.సుమారు రెండు గంటల 20 నిమిషముల నిడివి ఉండే ఈ చిత్రంను "డోనార్ పాస్" పై ప్రదర్శిస్తున్నట్లు బాదంగీర్ సాయి, డా. రెహ్మతుల్లాలు తెలిపారు. ఎంట్రీ, డోనార్ పాస్ తీసుకున్న వారికి మాత్రమే ప్రవేశం కల్పించే ఘంటసాల సినిమా ప్రీమియర్ షో పట్ల ఆసక్తిగల వారు 9866970816, 9440458458, 9440970999.సెల్ ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. తద్వారా మీ సీటు రిజర్వ్ చేసుకోవచ్చును. ఈ చలన చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా, 2024 డిసెంబర్ 4వ తేదీన విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తు న్నట్లు ఈ చిత్ర నిర్మాత, దర్శకులు సి.హెచ్. రామారావు తెలిపారు. వీరికి అవసరమైన ప్రోత్సాహకాన్ని అందిచడం కోసమే ఈ ప్రయ త్నం చేస్తున్నట్లుగా బాదంగీర్ చెబుతూ ఘంటసాల ఆరాధకులు, అభిమానులు, గాయకులు, ప్రతీ ఒక్కరూ ఈ మహా యజ్ఞానికి తమ వంతు పూర్తి సహకారాన్ని అందించాలని బాదంగీర్ సాయి, సయ్యద్ రహమతుల్లా కోరారు.

## "అంగన్వాడీ" కేంద్రాల్లో ముమ్మరంగా "శానిటేషన్ పనులు"



**కొయ్యూరు,పెన్ పవర్ జులై 29:**

మండలంలోని ఐసీడీఎస్ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో శానిటేషన్ పనులను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. కొయ్యూరు మండలం డౌనూరు, మూలపేట పంచాయతీల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల వద్ద శానిటేషన్ పనులను ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి విజయకుమారి ఆధ్వర్యంలో సోమవారం సిబ్బంది చేపట్టారు.అనంతరం పిల్లలు తల్లులతో ఏర్పాటు చేసిన సమావేశం లో పి ఓ మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం లో వంద రోజుల పాటు నిర్వహించే పిల్లలు సంరక్షణ, బడికి చేర్చే దానిపై తల్లిదండ్రులు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త లు తీసుకోవాలని పి ఓ విజయకుమారి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సూపరవైజర్ సునీతా, కార్యకర్తలు నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## పదవి బాధ్యతలు తీసుకున్న తాసిల్దార్

**గాజువాక పెన్ పవర్,జూలై 29**

పెదగంట్యాడ మండలం నూతన తహసిల్దార్ గా ఎల్. రామారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు . ఇక్కడ విధులు నిర్వహించిన భాస్కర రావు బదిలీపై వెళ్లడంత ఆయనస్థానంలో వచ్చిన ఎల్. రామారావుకు కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికారు.తమను పరిచయం చేసుకున్నారు . గతంలో శ్రీకాకుళం జిల్లా రణస్థలం తహసిల్దార్ గా విధులు నిర్వహించి బదిలీపై ఇక్కడికి వచ్చినట్టు తాసిల్దార్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులను, అన్ని విభాగాల అధికారులను కలుపుకొని ప్రజలకు సకాలంలో సేవలు అందేలా కృషి చేస్తానని , విద్యార్థులకు దరఖాస్తు చేసిన తక్షణమే వారికీ అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని తెలిపారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

# నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రాత భాగ్చి






విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 29

బాధితుల సమస్యలను తక్షణం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన విశాఖ నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రాత భాగ్చి, ఐ.పీ.ఎస్.ప్రతీ సోమవారం పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 102 ఫిర్యాదులు రావడం జరిగినది,సోమవారం సి.పి.నిర్వహిం చిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి తమ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన ప్రతీ ఫిర్యాదును స్వయముగా తీసుకొని, వారి సమస్యలను పూర్తిగా తెలుసు కొన్న సి.పి ప్రజా ఫిర్యాదుల పరిష్కారం ఫిర్యాదుల పరిష్కా రంలో అలసత్వం చేస్తే తగు చర్యలు తీసుకోవ డతాయి అని అధికారులకు స్పష్టమైన ఆదేశాల ను జారీ చేసిన నగర పోలీసు కమీషనర్, అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ %ఇ% అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ డా.శంఖ బ్రాత భాగ్చి, ఐ.పీ.ఎస్, ఆధ్వర్యంలో ప్రతీ సోమ వారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించినారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ గారితో పాటుగా జాయింట్ కమీషన ర్ ఆఫ్ పోలీస్ డా .కే.ఫక్కీరప్ప, ఐ.పీ.ఎస్.నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరె న్స్ ద్వారా ఈ కార్యక్రమం లో పాల్గొనీ, ఫిర్యాదు లు స్వీకరించారు.సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మానికి 102 మంది ఫిర్యాదు దారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు ఉన్న తాధికారులకు అందజేసినారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీ లించి ఫిర్యాది దారులతో స్వయముగా మాట్లా డి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సం బంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్య కు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశా లు ఇవ్వడమైనది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూవివాదా లు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబం ధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## బొత్సా రాజకీయాల నుంచి తప్పుకుంటే మంచిది

### తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి



విశాఖ సిటీ, పెన్ పవర్, జులై 29

బొత్సా రాజకీయాల నుంచి తప్పుకుంటే మంచి ది అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షు లు గండి బాబ్జి అన్నారు సోమవారం జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ,మాజీ మంత్రి బొత్స మాట్లాడిన మాటలు ఎవరికి అర్థం కావు.జగన్ తమ మాట వినడం లేదని స్వయానా బొత్స చెబుతున్నారని అన్నారు,బొత్స ఉపా ధ్యాయుల బదిలీలలో కొన్ని కోట్ల రూపాయ లను వసూలు చేశారు. పి ఏ లను పెట్టి ఉపాధ్యాయులు నుంచి డబ్బులు వసూలు చేసిన బొత్స ఇప్పు డు నీతి కబుర్లు చెబుతున్నారు అని ఎద్దేవా చేశారు. ఉపాధ్యాయులు నుంచి వసూలు చేసిన డబ్బులు వెంటనే తిరిగి ఇచ్చే యాలి అని డిమాండ్ చేశారు బొత్స గతంలో మున్సి పల్ మంత్రిగా ఉన్న సమయంలో టి డి ఆర్ ల కుంభకోణాలకు పాల్పడ్డారు అని ఆరోపించా రు. వైసీపీ ప్రభుత్వ హయాం లో జరిగిన భూ కుంభకోణాలు, టి.డి.ఆర్ లపై ప్రభుత్వం విచారణ చేస్తుంది అని తెలిపారు. వై.సీ.పీ. ప్రభుత్వ హయాంలో విశాఖలో జరిగిన భూ కుంభకోణాలు పై సిట్ వేసి చర్యలు తీసుకోవా లి.వై.సీ.పీ అధికారంలో ఉన్న సమయంలో ఒక కంటైనర్ ద్వారా విశాఖ కు డ్రగ్స్ తీసుకు వచ్చా రు డ్రగ్స్ తో పట్టుబడిన కంటైనర్ దగ్గరకు పోలీ సులను రానివ్వలేదు అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విశాఖ లో డ్రగ్స్ రవాణా, వినియోగం విచ్చలవిడిగా పెరిగిపోయింది. ప్రభుత్వం మారడంతో వైసీపీ నాయకుల అక్రమాలకు అడ్డుకట్ట పడింది అని చెప్పారు వై.సీ.పీ నాయకులు చేసిన పనులు అందరూ చేస్తారు అనుకోవడం తప్పు అని అన్నారు. రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో నుంచి బయటకు తీసుకురావడానికి చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నా రు.మున్సిపల్ శాఖ లో బొత్స అవినీతి ఎక్కువ కావడంతో ఆయన శాఖ ను మార్చారు. బొత్స రాజకీయాలు నుంచి తప్పుకుంటే మం చింది అని హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గొంపా సత్యనారాయణ , జిల్లా మీడియా కోఆర్డినేటర్ కె గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## మహిళలు పనిచేసే చోట లైంగిక వేధింపులను నిరోధించే అంతర్గత కమిటీలు ప్రతి చోట ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాఖ సిటి, పెన్ పవర్, జూలై 29

జిల్లాలోని మహిళలు పనిచేసే చోట లైంగిక వేధింపులను నిరోధించే అంతర్గత కమిటీలు ప్రతి చోట ఉండా లని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం-2013 కు సంబందించిన పోస్టర్, హేండ్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో సోమవారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ప్రత్యేక ఉప కలెక్టర్ సీతారామమూర్తి, రెవిన్యూ డివిజనల్ అధికారి డి.హుస్సేన్ సాహెబ్, జిల్లా మహిళా శిశు అభివృద్ధి అధికారి డా. జి.జయదేవి జీ.వీ.ఎం.సీ, పోలీస్ అధికా . రులతో కలిసి పోస్టర్, హేండ్ బుక్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు పనిచేసే ప్రతి చోట అంతర్గత కమిటీలు ఏర్పాటు చేసి ఉండాలని, అలా చేయనివారు తక్షణమే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ, స్వచ్ఛంద, క్రీడా, సహకార, విద్యా తదితర సంస్థలతో పాటు నర్సింగ్ హోమ్ లు, పరిశ్రమలు, ఆసుపత్రులు, కార్పొరేషన్లు, స్వయం ఉపాధులు, బ్యాంకులు, మరే ఇతర పనిచేసే చోటనైనా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారందరిపై ఈ చట్టం వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారు లు తదితరులు పాల్గొన్నారు.



## మౌళిక వసతుల కల్పనకు సహకరించి

# 5వ వార్డ్ అభివృద్ధికి తోడ్పడండి

### జీ.వీ.ఎం.సీ 5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత.వినతి పత్రం భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మరియు నూతన జీ.వీ.ఎం.సీ కమిషనర్ పి.సంపత్ కుమార్లకు





విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 29

భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు, నూతన జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ లను జీవీఎంవీ 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమల త,టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మొల్లిలక్ష్మణరావు మర్యాదపూర్వ కంగా కలిసి వార్డు అభివృద్ధి,సమస్యలను వివరించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ హేమలత 5 వ వార్డులో మౌలిక వసతుల కల్పన,వార్డులోని ముఖ్య సమస్యలను వివరించి, మెమోరాండం సమర్పించారు. మౌళిక వసతుల కల్పనకు సహకరించి 5వ వార్డ్ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. మెమోరాండం వివరాలు 1.సాయిరాం కాలనీ లో చేపట్టిన కల్యాణ మండపము నిర్మాణ పనులు మధ్యలోనే గత ప్రభుత్వం ఆపివేయడం జరిగిందని కావున ప్రజల అభ్యర్థనల దృష్ట్యా ఈ నిర్మాణాన్ని వేగంగా పూర్తిచేయాలని. 2.కొమ్మది కూడలి దగ్గర మరియు మధురవాడ ఫైఓవర్ వంతెన దగ్గర సర్వీస్ రోడ్డు డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వలన వర్షం పడితే మోకాళ్ళు లోతు నీరు చేరి మనుషులు మరియు వాహనాల రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుతుందని,ఇక్కడ గతంలో చాలా సార్లు మరమ్మతులు చేపట్టినప్పటికీ మళ్ళీ అదే సమస్య పునరావృతం అవుతుం ది.కావున ఇప్పటికైనా సదరు సమస్యకు శాశ్వత పరిష్కారం చేయవలసిందిగా కోరారు. 3.బొట్టవానిపాలెం లో గతంలో సామాజిక భవనానికి శంకుస్థాపన చేయడం జరిగింది,కానీ ఇప్పటివరకు అభివృద్ధి పనులు జరగలేదు... కావున ఇప్పటికైనా తమరు స్పందించి సామాజి క భవనం నిర్మాణం చేపట్టాలని, 4.కొండవాలు ప్రాంతాలు అయిన కార్పెంటర్ కాలనీ,వికలాంగు ల కాలనీ, స్వయంకృషినగర్,అయ్యప్పనగర్, వివేకానందకాలనీ, గాంధీనగర్, సద్గురు సాయినాథ్ కాలనీ, శివశక్తినగర్, శారదనగర్, సాయిరాం కాలనీ కొండ ఎగువ భాగంలో పైప్ లైన్లు వేసి ప్రజలకు త్రాగునీరు అందించి మరి యు రోడ్లు, కాలువలు,మెట్ల మార్గాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆపను లకు నిధులు మంజూరు చేయాలని, 4.మారిక వలస గ్రామం నుండి ఓజోన్ వేలి హుదూద్ కాలనీ కి వెల్లే మార్గం లో కల్వట్లు రోడ్లు, జాతీ యరహదారి నుండి పరదేశిపాలెం కు వెళ్ళే ప్రధాన రహదారి మరమ్మతులు గురవడం వల్ల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా ఉందని కావున ఆ రోడ్డును నిర్మించాలని, అయోధ్య నగర్ కాలనీ మౌలిక సదుపాయాలు, స్వతంత్ర నగర్ లో గల ఓపెన్ జిమ్ పార్కు చుట్టూ ప్రహరీ నిర్మాణము ఏర్పాటు వీటి పరిష్కార మార్గము చూపాలని కోరారు. 5.బొట్టవానిపాలెం, నగరం పాలెం చెరువులు ఆక్రమణకు గురై వ్యర్థాలతో కలుషితం అవడం వలన అక్కడ ప్రజలు చాలా ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని కావున ఆ చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టి ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయవలసినదిగా కోరారు,రాజీవ్ గృహకల్ప జే.ఎన్.యు.ఆర్.ఎమ్. కాలనీలలో ముఖ్యంగా యు.సి.డి సమస్యలను వివరించా రు. సానుకూలంగా స్పందించిన జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ త్వరలోనే వార్డులో పర్యటించి అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.

# రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలు

### పాలన మరిచి దాడులు, హత్యలకు ఉసిగొల్పుతున్నారు

### రాష్ట్రంలో పరిస్థితులు గాడి తప్పాయి -సూపర్ సిక్స్ పథకాల జాడ ఎక్కడ..?

### పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు సూటి ప్రశ్న

స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 29




రాష్ట్రంలో గతంలో ఎన్నడు జరగని, చూడని భయానక పరిస్థితులు నెలకొన్నాయని రాష్ట్రంలో శాంతిభద్రతలు గాడి తప్పయని,ఈ వ్యవహారంలో రాష్ట్రపతి,ప్రధానమంత్రి, రాష్ట్ర గవర్నర్ వెంటనే జోక్యం చేసుకొని పరిస్థితులను చక్కదిద్దాలని పాడేరు ఎమ్మెల్యే మత్స్య రాస విశ్వేశ్వరరాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన తన నివాసంలో మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం గద్దెనెక్కిన నాటి నుండి నేటి వరకు పాలనను పక్కకు పెట్టి రెడ్ బుక్ రాజ్యంగాన్ని అమలు చేస్తూ వైఎస్సార్సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులపై కక్ష కట్టి దాడులు, హత్యాలు చేస్తున్నారన్నారు.ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారన్నారు. పౌరులపై కూడా దాడులు హెచ్చుమీరిందని బాలికలు, మహిళలపై లైంగిక దాడులు అధికమైందన్నారు. కానీ ముఖ్యమంత్రి, ఉపముఖ్య మంత్రి, హోం మంత్రి ఎందుకు నోరు మొదపకుండా మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఎన్నికల వేళా కూటమీ పార్టీలు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం మంగళం పాడుతోందన్నారు.అసెంబ్లీ సాక్షిగా తామిచ్చిన పథకాలను అమలు చేయలేమని ముఖ్యమంత్రి, మంత్రులు ప్రకటిస్తు తమ మోసపూరిత నైజాన్ని బయటపెడుతున్నారని విమర్శించారు. ఆచరణ సాధ్యం కానీ హామీలని తెలిసి కూడా కేవలం అధికారం కోసం ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కారన్నారు.తీరా ఇప్పుడు రాష్ట్ర పరిస్థితి బాగోలేదని చెప్పడం హాస్యస్పదమన్నారు. కూటమీ పార్టీలు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు రోడ్డెక్కుతారని గ్రహించి వారిని భయభ్రాంతులకు గురి చేసేందుకే ముందస్తుగా దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో వైఎస్సార్సీపీ తమ పోరాటాలు కొనసాగిస్తుందన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పాడేరు నియోజకవర్గంలో చాలా చోట్ల ఆస్తి నష్టం, పంట నష్టం చోటుచేసుకుందన్నారు. అనేక చోట్ల రహదారులు ధ్వంసమైందన్నారు. వంతెనలు. కల్వర్టులు దెబ్బతిందన్నారు. గిరిజనుల ఇళ్ళు కూలిపోయిన సంఘటనలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రహదారులకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆస్తి నష్టం,ఇళ్ళు ధ్వంసమైన గిరిజన కుటుంబాలకు గుర్తించు ఆదుకోవాలన్నారు.

## జూన్-5 జోనల్ అధికారులతో వార్డ్ సమస్యలపై సమీక్ష సమావేశం

### పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు





విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 29

జీ.వీ.ఎం.సీ పరిధి పరిశ్రమకు ప్రాంతంలో ఉన్న 58,59,60, 61,62,63,40 వార్డు నాయకులతో జూన్-5 జోనల్ అధికారులతో వార్డ్ సమస్యలపై మరి యు జరుగుతున్న పనులపై మరియు రాబోయే కాలంలో జరగబోయే పనులపై సమీక్ష సమావే శం జరిపిన పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు . ఈ సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి దుర్గాప్రశాంతి ,5 జోన్-జోనల్ కమిషన ర్గారు , ఎమ్మార్వో, ఈ ఈ- ఈ.పీ.ఏ.పీ.డీ.సీ.ఎల్, వేణుగోపాల్ , జూన్ 5 అధికారులు, రెవె న్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది, జనసేన,టిడిపి ఏడు వార్డుల ప్రెసిడెంట్ , సెక్రటరీలు, మరియు జనసేన,టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 29,38 వార్డులలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం

### పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ పదవులతోపాటు, బీమా సౌకర్యం వర్తింపు -ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





విశాఖ తూర్పు పెన్ పవర్ జులై 29

29 వార్డ్ జిల్లా పరిషత్ వద్ద జానసేన పార్టీ సీనియర్ నాయకులు మన్యాల శ్రీనివాస్. 38 వార్డ్ లో శ్రీ కనక మహాలక్ష్మి ఆర్చ్ దగ్గర లో జనసేన పార్టీ నేత శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జనసేన పార్టీ క్రియాలశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో పలువురికి సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. ఆదేశానుసారం పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ పార్టీ పదవులతో పాటు ఆపత్కాల పరిస్థితి ఎదురైనప్పుడు బీమా సౌకర్యం కల్పించాలని చేపట్టిన బృహత్తర కార్యక్రమం ఎంతో విజయవంతం అయ్యిందని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బుద్ధల అనురాధ , స్థానిక వార్డ్ అధ్యక్షులు శ్రావణ్, 38వ వార్డు సీనియర్ నాయకులు శివప్రసాద్ రెడ్డి వేణు,జగన్ పాల్గొన్నారు. అనంతరం 38 వార్డ్ లో ప్రమాదవశాతు కొద్ది సంవత్సరాలుగా చికిత్స పొందుతున్న వెంకటేశ్వర గుప్తా ను పరామర్శించి, తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు..

## మద్యం మత్తులో ఉన్నవ్యక్తి కానిస్టేబుల్ పై దాడి

విశాఖ తూర్పు పెన్ పవర్ జూలై 29



పోలీస్ కానిస్టేబుల్ పై దాడి ఘటన ఎంవీపీ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది.ఎంవీపీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎంవీపీ పోలీసుస్టేషన్ పరిధిలో గల ఆదర్శనగర్ లో భార్య భర్తల వివాదం చోటు చేసుకుంది. దీంతో బాధితురాలు కనకమహాలక్ష్మి 112 కి ఫోన్ చేశారు. కాల్ ఆధారంగా విధుల్లో ఉన్న బ్లూ కోల్ట్ రాజు నాయుడు ఘటనా స్థలానికి చేరుకొని వినయ్ అనే యువకుడిని మందలించాడు. దీంతో మద్యం మత్తులో ఉన్న వినయ్.కానిస్టేబుల్ రాజు నాయుడును తీవ్రంగా గాయపరిచాడు.దీంతో ఎంవీపీ పోలీసులు వినయ్ ను అదుపులోకి తీసుకున్నారు.

# విద్యార్థులతో సహపంక్తి భోజనం





**నర్సీపట్నం, పెన్ పవర్ (జూలై 29 )**

జాతీయ నూతన విద్యా విధానం సోమవారంతో నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభ్ దిన్ భోజనం ముగింపు కార్యక్రమం నర్సీపట్నం మండల ప్రజా పరిషత్ స్కూల్ , వెంకునాయుడుపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్ పెదిరెడ్ల దివ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ, సి.హెచ్. తలుపులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శిక్షా సప్తాహ్ ముగింపు కార్యక్రమం సోమవారంతో పూర్తయిందని, 2020లో ప్రారంభమై, వారం రోజులపాటు వివిధ కార్యక్రమంలో భాగంగా దాతలు శ్రీరామాంజనేయ క్లాత్ షాప్ యజమాని రాంబాబు, మరియు రాజేష్ హోటల్ అధినేత సహకారంతో పిల్లలకు మంచి ఆహారం పెట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ. జి.వి. నాగేంద్ర, మాజీ కౌన్సిలర్ దన్నిన రాంబాబు, వార్డు నాయకులు పెదిరెడ్ల చింతూ, మరియు పాఠశాల హెచ్.ఎం. వీరమాంబ, ఆర్. సునీత, జి సత్యవేణి, డి. గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రాండ్ కరాటే నేషనల్ ఓపెన్ 2024 ఛాంపియన్షిప్ ట్రోఫీ ఆవిష్కరణ



**గాజువాక పెన్ పవర్ జూలై 29**

అమరాపిని శ్రీనివాస్ జ్ఞాపకార్థం మూడవ జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ -2024 కరాటే టోర్నమెంట్ను అమరాపిని నరేంద్ర ఆధ్వర్యంలో ఆగస్ట్ -4వ తేదీన బీసీ రోడ్డులో గల అగ్నికుల క్షత్రియ కళాక్షేత్రం నందు నిర్వహిస్తున్నట్టు ఆర్గనైజర్స్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ చేతుల మీదుగా ట్రోఫీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో గాజువాక టీడీపీ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్ రౌతు శ్రీను, గాజువాక టీడీపీ సీనియర్ నాయకుడు గోమాడ వాసు, ఆర్గనైజర్స్ గణేష్, గోవింద్, హేమంత్, బాలు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు విధానాలను వ్యతిరేకిస్తూ వారపు సంతలో ర్యాలీ





**గూడెం కొత్త వీధి పెన్ పవర్ జులై 29**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం ఆర్వి నగర్ వారపు సంతలో మావోయిస్టు విధానాలను వ్యతిరేకిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 28 నుండి అల్లూరి సీతారామరాజు జిల్లాలో మావోయిస్టుల వారోత్సవాల సందర్భంగా బందుకు పిలుపునివ్వడంతో జీకే వీధి మండల ప్రజలు మావోయిస్టు విధానాలను వ్యతిరేకిస్తూ ఫ్లెక్సీలు మరియు ప్లకార్డులతో ర్యాలీని నిర్వహించి మావోయిస్టు వ్యతిరేక నినాదాలు చేశారు.

# పక్క రాష్ట్రాల వారికి "మణ్య కొలువులా...?"... మణ్య గిరి సంఘాల నేతలు

## కలెక్టర్ గ్రీవెన్స్ లో వినతిపత్రం అందజేత

**పార్వతీపురం,పెన్ పవర్, జూలై 29**

పార్వతీపురం మన్యం జిల్లా కలక్టర్ కు ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ పార్వతీపురం మన్యం జిల్లా నేతలు సోమవారం గ్రీవెన్స్ లో వినతిపత్రం అందజేశారు. దీనికి ముందు కలెక్టరేట్ ద్వారం వద్ద నిరసన వ్యక్తం చేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో గల ఏకలవ్య పాఠశాలలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నోటిపై చేసిన స్థానికులకే ఉద్యోగ, ఉపాధ్యాయ అవకాశాలు కల్పించుటకు తగు చర్యలు తీసుకోవాలని, ఏకలవ్య పాఠశాలలో ఈశాన్య మరియు దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించి వారిని ఉపాధ్యాయులగా నియామకం చెయ్యరాదు అని, భారత ప్రభుత్వము కేంద్ర మంత్రిత్వ శాఖ బీ.సీ.16014/82- తేదీ 22.2.1985 పాటించాలి అని, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు రిట్ పిటిషన్ నెంబర్ 42 68 /1993 అనుసరించాలి అని, మహారాష్ట్ర వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టు తీర్పు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని, ఏదైనా ఒక వ్యక్తి పుట్టిన రాష్ట్రంలో వర్తించే ఎస్సీ /ఎస్టీ/ బీసీ రిజర్వేషన్ ప్రయోజనాలు వలస వెళ్లిన రాష్ట్రంలో వర్తించవని కేంద్ర సామాజిక న్యాయ సాధికారిక శాఖ సహాయ మంత్రి విజయ్ సంప్లా పైన తెలిపిన రెండవ సూచికలోని ఆదేశాలు ప్రకారం స్పష్టం చేశారు అని, ఆర్టికల్ 341, 342 ప్రకారం రూపొందించిన ఎస్సీ, ఎస్టీల జాబితా రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రత్యేకమైనది. ఏదైనా ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ హోదాతో పొందాలంటే ,ఆ వ్యక్తులు రాష్ట్రపతి ఉత్తర్వులు వెలువడే నాటికి ఆయా రాష్ట్ర /కేంద్ర పాలిత ప్రాంతాలలో శాశ్వత నివాసులై ఉండాలి. అయితే ఒక వ్యక్తి మరో ప్రాంతానికి వలస వెళ్లినప్పుడు అతనికి పుట్టిన రాష్ట్రంలో వచ్చిన ప్రత్యేక హక్కులు, అధికారాలు వెంట రావు అని, ఈ వివరణ ప్రకారం ఏకలవ్య నియమింపబడిన ఈశాన్య దక్షిణాది



రాష్ట్రాలకు చెందినటువంటి ఎస్సీ /ఎస్టీ/ బీసీ వర్తించునని భావిస్తున్నాము అని, వారు పుట్టిన రాష్ట్రంలో/ కేంద్ర ప్రభుత్వంలో ఎస్సీ/ ఎస్టీ ప్రయోజనాలు పొందడానికి అర్హత ఉంటుందని తెలియజేస్తున్నాము అని, అనగా ఏదైనా కులము, లేదా ఏదైనా షెడ్యూల్ తెగ, వెనుకబడిన తరగతులకు చెందిన వ్యక్తి తన మూల రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి వలస వచ్చినప్పుడు/ వెళ్ళినప్పుడు తమహోదాను కోల్పోరు కానీ, అతని మూల రాష్ట్రము నుండి రాజ్యాంగ ప్రయోజనాలు పొందుటకు అర్హులు అవుతారని, అతని వలస వచ్చిన రాష్ట్రంలో నుండి కాదని, భారత ప్రభుత్వము కేంద్ర మంత్రిత్వ శాఖ ఇచ్చిన వివరణ ద్వారా స్పష్టంగా తెలుస్తోంది అని, పై విషయాన్ని సరైనవే అంటూ సమర్థిస్తూ ఇదివరలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 1993 లో ఆదేశాలు జారీ చేసి ఉన్నారు అని, కావున,ఈ ఆదేశం ప్రకారం పక్క రాష్ట్రాలకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ బీసీలుగా గుర్తింపబడిన వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ బీసీలగా గుర్తింపబడిన వారి ప్రయోజనాలను, హక్కులను, రాయితీలను ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుటకు అర్హులు కారనియు ,వారి యొక్క సొంత రాష్ట్రంలోనే ఎస్సీ



ఎస్టీ, బిసి కి చెందిన వ్యక్తులుగా హక్కులు పొందుటకు అర్హత కలిగి ఉంటారని స్పష్టం అవుతున్నది అని, అలాగే ఇదే విషయాన్ని భారత సర్వోన్నత న్యాయస్థానం మహారాష్ట్ర వర్సెస్ యూనియన్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ఒక ఎస్సీ/ ఎస్టీకి చెందిన వ్యక్తి తన అసలు రాష్ట్రానికి సంబంధించి అతను ఉద్యోగము, ఉపాధి,విద్య మొదలైన వాటి కోసం పరిగణించబడతారని అంతేగాని అతను వలస వచ్చిన రాష్ట్రంలో కాదని పేర్కొంటూ ఆదేశాలు జారీ చేశారు అని, పై విషయంలో జోక్యం చేసుకొని, భారత ప్రభుత్వము ఆదేశాలు, హైకోర్టు ఆదేశాలు, సుప్రీంకోర్టు ఆదేశాలు, అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ కేంద్ర %ఇ% రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నోటిపై చేయబడిన స్థానిక అభ్యర్థులకు ఏకలవ్య పాఠశాలలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించుటకు తగు న్యాయం చెయ్యాలని పార్వతీపురం మన్యం జిల్లా గిరి నేతలు దుక్క సీతారాం జాయింట్ సెక్రెటరీ, ఎం. నారాయణరావు జాయింట్ సెక్రెటరీ, యు. మల్లయ్య,బి రామారావు సి.హెచ్ సీతారాం ఏకలవ్య పేరెంట్స్, తదితరులు తెలిపారు.

# కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకోవడమేనా, ప్రతి నెలా జీతాలు ఇప్పించరా..?

## ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం

## జాయింట్ కలెక్టర్ శోభితకు వినతి పత్రం



**పార్వతీపురం పెన్ పవర్ జూలై 29**

ప్రభుత్వ ఆసుపత్రిల్లో, వైద్య కళాశాలలో పని చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్, సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్ మొదలైన కాంట్రాక్టు వర్కర్లతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్న హాస్పిటల్స్ సూపరింటెండెంట్, ప్రిన్సిపల్, డిసిహెచేఎస్ లు కాంట్రాక్టర్లు చేత పెరిగిన జీతాలు, పిఎఫ్ డబ్బులు, ఈ.ఎస్.ఐ కార్డులు ఎందుకు ఇప్పించలేకపోతున్నారని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( ఎఐటియుసి అనుబంధం ) ఆధ్వర్యంలో ఎఐటియుసి ఉమ్మడి జిల్లాల కార్యదర్శి ఆర్.వి.ఎస్ కుమార్ నేతృత్వంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన ధర్నా చేపట్టి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం బుగత అశోక్ మీడియాలో మాట్లాడుతూ హాస్పిటల్స్ లో ఉన్న పేషంట్లకి ఇబ్బంది కలగకుండా, ప్రాణాలు లెక్కచేయకుండా పనులు చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్లు, సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్లు జీవితాలను జగన్ ప్రభుత్వం కాంట్రాక్ట్ దళారీ వ్యవస్థ చేతుల్లో పెట్టేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీతాలు ఇవ్వనప్పుడల్లా రోడ్డెక్కి ధర్నాలు చేస్తేనే జీతాలు వేస్తారు లేకుంటే వారిని పండుగల్లో కూడా పస్తులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ప్రభుత్వ, పి.హెచ్.సి, సి.హెచ్.సి, ఏరియా ఆసుపత్రలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ పారిశుద్ధ్య, పెస్ట్ కంట్రోల్ వర్కర్లకు, సూపర్వైజర్లుకి ప్రభుత్వం జారీ చేసిన 549 జీవో ప్రకారం కాంట్రాక్ట్ వర్కర్స్ కి 16000, సెక్యూరిటీ గార్డులకి జి.ఓ నెం. 43 ప్రకారం 12,688/- జీతాలు ప్రకటించిన ప్రభుత్వం వర్కర్స్ జీతభత్యాల విషయం తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లాకు చెందిన టి.వి.టి గ్రూప్స్ అనే కాంట్రాక్టురుకి, భీమవరంలో ఉన్న స్కాట్ ల్యాండ్ గ్రూప్ కాంట్రాక్టరుకి గత ప్రభుత్వం అప్పగించి కమిషన్లకి ఆశపడి దళారీ వ్యవస్థను ప్రోత్సహించడం వలనే వైసిపికి కార్మికులు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇలా దళారీ చేతుల్లో పెట్టడం వలన పెరిగిన వేతనాలు ఇవ్వకుండా, ప్రతి నెలా సక్రమంగా జీతాలు చెల్లించకుండా వర్కర్స్ బ్రతుకులతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. శ్రమకి తగిన జీతం లేక, ప్రతి నెల జీతాలు అందకపోవడం వలన ధరల భారాలను తట్టుకోలేక అప్పులపాలు అయ్యి వడ్డీ వ్యాపారుల చేతుల్లో చిక్కి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంట్రాక్టరు మారిన తర్వాత సుమారు 36 మాసాలు నుంచి పి ఎఫ్ ఎంత జమ అవుతుందో, ఈఎస్ఐ ఎంత కటింగ్ చేస్తున్నారో ఇంతవరకు ఫే స్లిప్పులు ధ్వారా తెలియజేయకుండా నాటకాలాడుతూ తక్కువ వేతనాలు చూపిస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. ఎఐటియుసి ఉమ్మడి జిల్లాల కార్యదర్శి ఆర్.వి.ఎస్ కుమార్ మాట్లాడుతూ హాస్పిటల్స్ వార్డులు పెరగడం వలన ఆసుపత్రిలో సరిపడా వర్కర్స్ నియమించకుండా తక్కువ మంది వర్కర్స్ తో వెట్టిచాకిరీ చేయించుకుని ప్రభుత్వం జారీ చేసిన జీవో 549 ప్రకారం జీతాలు ఇవ్వకుండా కాంట్రాక్టరు కార్మికులందర్నీ మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కరోనా సీజన్లో కూడా ఇల్లు, పిల్లల్ని వదిలి ప్రాణాలు పణంగా పెట్టి, కరోనా రోగులకు సేవ చేసి వర్కర్స్ అందరూ కరోనా బారిన పడిన వారిని కనీసం గత ప్రభుత్వంలో ఎవ్వరూ పట్టించుకోలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వ పాలకులు వెంటనే కలుగజేసుకొని ప్రభుత్వ ఆసుపత్రిల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ అందరిని అప్కాశ్ లో చేర్చి ప్రతి నెలా జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సింహాద్రి దుర్గారావు, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అలజంగి కుమారమ్మ, నాయకులు మజ్జి చంద్ర మౌళి, సంచాన శంకర్రావు మరియు ఆసుపత్రిల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# చీర్ ఫర్ భారత్

## మన క్రీడాకారులు ఒలింపిక్స్‌లో మరిన్ని విజయాలు సాధించాలి

## కలెక్టరేట్లో సెల్ఫీ పాయింటును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖ సిటీ, పెన్ పవర్ జూలై 29 :**




పారిస్ వేదికగా జరుగుతున్న ఒలింపిక్స్ క్రీడల్లో మన దేశం నుంచి ఆడుతున్న క్రీడాకారులు మరిన్ని విజయాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆకాంక్షించారు. ఒలింపిక్ క్రీడలపై అవగాహన, క్రీడాకారుల్లో ఉత్సాహం నింపేందుకు గాను చీర్ ఫర్ భారత్ పేరుతో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మన దేశం నుంచి ఆడి షూటింగ్ లో తొలి పతకం సాధించిన మనూ భాకర్ గురించి ప్రస్తావించారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకోని మరింత మంది క్రీడాకారులు విజయాలను సాధించాలని ఆకాక్షించారు. ఒలింపిక్స్ లాంటి వేదికలో 15 క్రీడాంశాల్లో దేశం తరఫున సుమారు 117 మంది మన క్రీడాకారు లు భాగస్వామ్యం కావటం సంతోషకరమని పేర్కొన్నారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, డి.ఎస్.డి.ఓ. జూన్ గ్యాలియేట్, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి కార్యకర్తలపై దాడులు మాని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయండి

**ప్రజలకు అన్యాయం జరిగితే**
**శాంతియుతంగా పోరాటం చేస్తాం......**
**ప్రజలు ఎంతో ఆశతో ఎన్నుకున్నారు,**
**నమ్మకాన్ని వొమ్ము చేయకండి.....**
**నర్సీపట్నం మాజీ శాసనసభ్యులు**
**పెట్ల ఉమాశంకర్ గణేష్.....**







**నాతవరం పెన్ పవర్ (జులై 29)**

వైసీపీ కార్యకర్తలపై దాడులు మాని ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సెక్స్ పథకాలను నెరవేర్చే పనిలో ఉండాలని నర్సీపట్నం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ వ్యాఖ్యానించారు.సోమవారం మండలంలో గల వైబి.పట్నం గ్రామంలో 2024 సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ జరిగిన రోజున టిడిపి చేతుల్లో దాడిలో గాయపడిన చుక్కా రాంబాబుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి మంజూరు చేసిన 50 వేల రూపాయలు చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఉమా శంకర్ గణేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు ఆశపడి ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించడం జరిగిందని అన్నారు.జగన్మోహన్ రెడ్డి ఎంతో మంచి చేసినప్పటికీ,అందరికీ పార్టీలతో సంబంధం లేకుండా అన్ని పథకాలు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వం వస్తే మరింత బాగుంటుందనే ఉద్దేశంతో ఎంతో ఆశతో ఎన్నుకోవడం జరిగిందని, అయితే ప్రజలకు ఏదైతే సూపర్ సెక్స్ పథకాలు ఇస్తానని వాగ్దానాలు చేశారో వాటిని నెరవేర్చే పనిలో ఉండాలి తప్ప వైసిపి కార్యకర్తలపై దాడులు చేయడం సమంజసం కాదని అన్నారు.ప్రతి వైసిపి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలియజేశారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసి పాత్రుడు,ఎంపీపీ సాగిన లక్ష్మణ్ మూర్తి,వైస్ ఎంపీపీ పైల సునీల్, మండల పార్టీ అధ్యక్షులు లగుడు నాగేశ్వరరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు శెట్టి నూకరాజు,గన్నవరం పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు గొర్లె వరహాల బాబు,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు బండారు నాయుడు,స్థానిక సర్పంచ్ గొర్లె సత్యవేణి,గన్నవరం సర్పంచ్ బొడ్డు సత్యనారాయణ, అడిగర్ల నాయుడు బాబు,ఎంపిటిసిలు,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బకులూరు గ్రామంలో అగ్ని ప్రమాదం

## తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధం

**కొయ్యూరు,పెన్ పవర్ జూలై 29**

మండలంలోని బకులూరు గ్రామంలో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. గ్రామానికి చెందిన బచ్చల కన్నయ్యమ్మ అనే మహిళకు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమయింది. గ్రామస్తులు మంటలు ఆర్పడానికి ప్రయత్నాలు చేసినా తాటాకు ఇల్లు కావడంతో కాలిపోయిందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఇల్లు కాలిపోవడంతో నిరుపేద కుటుంబానికి చెందిన తాము సర్వస్వం కోల్పోయి. తీవ్రంగా నష్టపోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు.



## ఆంధ్ర యూనివర్సిటీ ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్ ఆచార్య జి శశిభూషణ్ రావుకి

# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ బాబు విన్నపము

### ప్రిన్సిపాల్ పదవులను ఎస్సీ,ఎస్టీ ఆచార్యులకు ఇవ్వకుండా వివక్షత

### ఏ.యు మాజీ వి.సి ప్రసాదరెడ్డి అక్రమాలపై తక్షణమే విచారణ జరిపి అతన్ని శిక్షించాలి

**విశాఖ సిటీ పెన్ పవర్ జూలై 29**

ఆంధ్ర యూనివర్సిటీలో విద్యార్థులు పరిశోధ . కులు బోధన మరియు బోధనేతర సిబ్బంది గత ఏయు మాజీ విసి ఆచార్య పీవీజిడి ప్రసాద్ రెడ్డి గారి పరిపాలనలో అనేక రకాలైన ఇబ్బందుల తోపాటు, ఆంధ్ర యూనివర్సిటీలో ఏ.పీ విశ్వవి ద్యాలయాల చట్టం 1991,యూనివర్సిటీ అడ్మి నిస్ట్రేటివ్ మాన్యువల్ మరియు అనేక చట్టాల ను ఉల్లంఘించి అవినీతి అవకతవకలకు పాల్ప డటం జరిగినది . కావున ఈ క్రింది విషయాలను పరిశీలించి చట్ట ప్రకారం ఏయూ మాజీ వి.సి ప్రసాద్ రెడ్డి మరియు అతను చేసిన చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాలుపంచుకున్న మాజీ రిజిస్ట్రార్లు ఆచార్య వడ్డాది కృష్ణ మోహన్ మరియు డాక్టర్ జేమ్స్ స్టీఫెన్ లను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని విన్నపము.ఆంధ్ర యూని వర్సిటీలో పరీక్షల విభాగంలో ప్రైవేటు కళాశాల లకు అనుచిత లబ్ధి చేకూర్చిన రి-రీ వాల్యూయే షన్ ప్రక్రియలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలి. ఆంధ్ర యూనివర్సిటీలో పరీక్షల మూల్యాంకన మరియు సర్టిఫికెట్లలో మార్కుల డిజిటలైజేషన్ ప్రక్రియకు సంబంధించిన నిర్వహణకు సంబంధించి కాంట్రాక్టు పొందిన గుత్తేదారు ఉత్తీర్ణత సాధించని మరియు ఉత్తమ ఫలితాలు కనబరచని విద్యార్థుల ఫోన్ నెంబ ర్లను డేటా బేస్ నుంచి సేకరించి వారి వద్ద నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసి మార్కులను వారికి అనుకూలంగా తారుమారు చేస్తూ యూనివర్సిటీ ప్రతిష్టను దిగజార్చారనే ఆరోపణల విషయంలో డిబేస్ సొల్యూషన్ వ్యవహారంపై సిఐడి విచారణకు ఆదేశించి యూనివర్సిటీ పేరు ప్రతిష్టలను కాపాడాలి. ఏ.పీ యూనివర్సిటీ యాక్ట్ 1991 మరియు అడ్మినిస్ట్రేటివ్ మాన్యువల్ ప్రకారం యూనివ ర్సిటీ ఉపకులపతిగా బాధ్యతలను నిర్వర్తించు అధికారి 3000 రూపాయలు కన్నా ఎక్కువగా వచ్చే జీతానికి సంబంధించి నియామకము చేసే అన్నీ ఉద్యోగాలకు పేపర్ నోటిఫికేషన్ మరియు రోస్టర్ రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరిగా పాటించవలసి ఉంటుంది. యూనివర్సిటీలో నిబంధనలకు తిలోధకాలు ఇచ్చి చేపట్టిన ఈ క్రింది నియామకాలను తక్షణమే రద్దుచేసి ఏయూ మాజీ వి.సి ప్రసాద్ రెడ్డి చేసిన నిధులు దుర్వినియోగం అతని ఆస్తుల నుండి రాబట్టా లి.బోధనేతర సిబ్బంది అక్రమ నియామకాలు. ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ నియామకాలు.అడ్జంక్ట్ ప్రొఫెసర్ నియామకాలు. అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాలు.సెక్యూరిటీ ఆఫీసర్ మరియు ఇతర సిబ్బంది నియామకాలు.టి.డి.ఆర్ హబ్ లో చేసిన అక్రమ నియామకాలు. సర్వీసులో సీనియర్లుగా ఉండి నిబంధనల ప్రకారం పొందవ లసిన ప్రిన్సిపాల్ పదవులను ఎస్సీ ఎస్టీ ఆచా ర్యులకు ఇవ్వకుండా వివక్షతను పాటించి రాష్ట్రంలో మరియు దేశంలో వివిధ విశ్వవి ద్యాలయాలకు ఉప కులపతులుగా కాకుండా వారి అవకాశాలను దెబ్బతీసిన ఏయూ మాజీ వి సి ప్రసాదరెడ్డి మరియు మాజీ రిజిస్ట్రార్ లపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద తగిన చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీ సీనియర్ ఆచార్య లకు న్యాయం చేయాలి.ట్రాన్స్ డిసిప్లినరీ రీసెర్చ్ హబ్( టిడిఆర్ హబ్) లో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన వందలాది రీసెర్చ్ అడ్మిషన్ల ను రద్దు చేయాలి. హబ్ కు డీన్ గా వ్యవహరి స్తున్న డాక్టర్ జేమ్స్ స్టీఫెన్ యు.జి.సి నిబంధన లకు వ్యతిరేకంగా పేపర్ సెట్టింగ్, పరీక్షల నిర్వ హణ ఫలితాల ప్రకటన అన్ని తానే నిర్వహించి దారుణమైన అవినీతి అవకతవకలకు పాల్ప డిన అతని పై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని అరెస్టు చేయాలి.మాజీ విసి ప్రసాద్ రెడ్డి కక్ష్యపూరితంగా కంప్యూటర్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో అకారణంగా డిప్రమోట్ చేసిన ఎస్టీ ప్రొఫెసర్ ఆచార్య కూడా నాగేశ్వరరావు గారికి పూర్వస్థితిని కల్పించి అతనికి న్యాయం చేయాలి.వర్సిటీ కంప్యూటర్ వెబ్ డిజైనర్ గా అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్ విభాగంలో సేవలందిస్తున్న ఆవాల రమేష్ ను అకారణంగా డీ ప్రమోట్ చేసి సంవత్సరాలపాటు జీతం లేకుండా చేసి వేధింపులు గురిచేసిన ఏయూ మాజీ విసి ప్రసాద్ రెడ్డి చర్యలపై వెంటనే స్పందించి అతనికి పూర్వస్థితిని కల్పించి న్యాయం చేయాలి. యుజిసి రూసా పథకం కింద మంజూరు చేసిన నిధులను డిపిఆర్ ప్రకారం కాకుండా తమ ఇష్టానుసారం నిధులను డైవర్ట్ చేసి కోట్లాది రూపాయల నిధుల దుర్వినియోగం చేసిన ఏయూ మాజీ విసి మరియు ఇతర అధికారులపై సిబిఐ విచారణకు ఆదేశించాలి.స్కూల్ ఆఫ్ డిస్టెన్స్



ఎడ్యుకేషన్ విభాగంలో స్టడీ సెంటర్ల పేరుతో మాస్ కాపీయింగ్ కు అనుమతినిచ్చి, అభ్యర్థులు పరీక్షలకు రాకపోయినా వారికి బదులుగా వేరే వారి చేత వ్రాయించి సర్టిఫికెట్లు వచ్చేలా చేసి భారీ అవినీతికి పాల్పడి ఆంధ్ర యూనివర్సిటీ సర్టిఫికెట్ల స్థాయిని దిగజార్చిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. ఏయూ పాలకమండలి సభ్యునిగా ఉంటూ నిబంధనలకు విరుద్ధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ పోస్టుకు కావలసిన అర్హతలను ఏయూ మాజీ విసి ప్రసాద్ రెడ్డి తో కలిసి వారికి వారే రూపొందించుకొని తదనుగుణంగా నియామకం కాబడి మరలా నిబంధనలకు విరుద్ధముగా అడ్డగోలుగా ఏయూ రిజిస్ట్రార్ గా నియమితుడై అనేక అవినీతి అవకతవకలకు పాల్పడిన డాక్టర్ జేమ్స్ స్టీఫెన్ వ్యవహారంపై విచారణ జరిపి తక్షణమే అతన్ని తొలగించాలి.ఏ.యూ.లో నిబంధనలకు విరుద్ధంగా, ఒకే వ్యక్తి ఎటువంటి టెండర్లు లేకుండా నడుపుతున్న అనధికారిక అక్రమ క్యాంటీన్లను తక్షణమే నిలుపుదల చేయడంతో పాటుగా , యూనివర్సిటీ గ్రౌండ్ లను తమ ఆదాయ వనరులుగా మార్చుకొని వాటిలో టెన్నిస్ కోర్టులను ఏర్పాటు చేసుకుని యూనివర్సిటీ ఆదాయానికి గండి కొడుతూ టెన్నిస్ ఆడే వారి వద్ద నుండి లక్షలాది రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్న ప్రైవేటు గూండాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి.ఆంధ్ర యూనివర్సిటీలో నాన్ టీచింగ్ ఉద్యోగుల నుండి నిబంధనలకు వ్యతిరేకంగా అడ్డగోలుగా ఫైన్లు వసూలు చేసి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులుగా ఉన్న వారిని వేధించిన ప్రాముఖ్యత లేని విభాగాలకు బదిలీ చేసిన చర్యలపై విచారణ జరిపి వారికి న్యాయం చేయాలి. ఆంధ్ర యూనివర్సిటీలో గెస్ట్ ఫ్యాకల్టీ గా పని చేస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనారిటీ విభాగాలకు చెందిన క్వాలిఫైడ్ నిరుద్యోగులకు తక్షణమే న్యాయం చేసి విధుల్లోనికి తీసుకోవాలి.యూనివర్సిటీ రెగ్యులర్ రిక్రూట్మెంట్ ద్వారా నియామకం పొందిన ఆచార్యులను అవమాన పరుస్తూ డిప్యూటేషన్ పై వచ్చిన డిగ్రీ కళాశాలల లెక్చరర్ లకు ప్రొఫెసర్ , అసోసియేట్ ప్రొఫెసర్ లవంటి వివిధ హోదాలను నిబంధనలకు విరుద్ధంగా ఇవ్వడమే కాక వారికి హెచ్ ఓ డి, డీన్ వంటి పదవులను కట్టబెట్టి యూనివర్సిటీ రెగ్యులర్ ఆచార్యులను ఘోరంగా అవమానించిన ఏయూ మాజీ విసి ప్రసాద్ రెడ్డి విధానాలపై చర్యలు తీసుకొని నిబంధనల ప్రకారం డిగ్రీ కళాశాల లెక్చరర్ లను వారి మాతృ సంస్థలకు పంపించాలి.ఏయూ మాజీ విసి ప్రసాద్ రెడ్డి పరిపాలనలో ఎత్తివేసిన కోర్సులను తక్షణమే పునరుద్ధరించాలి.ఏ.యూ డిఫెన్స్ స్టడీస్ విభాగంలో నిబంధనలకు విరుద్ధముగా సర్టిఫికెట్లు మంజూరు చేసిన అధికారులపై తగు విచారణ జరిపి తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలి.స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ విభాగంలో విద్యార్థుల నుండి వసూలు చేసే ఫీజులకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ అకౌంట్ కు కాకుండా ప్రత్యేక అకౌంట్ తెరిచి నిధులు దుర్వినియోగానికి పాల్పడిన మాజీ రిజిస్ట్రార్ ఆచార్య వడ్డాది కృష్ణమోహన్ మరియు ఇన్చార్జ్ డైరెక్టర్ షరాబంధి పై చర్యలు తీసుకోవాలి. ఆంధ్ర యూనివర్సిటీ యోగా డిపార్ట్మెంట్ లో ఎటువంటి విద్యార్హతలు లేకపోయినా ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ పోస్టులకు నిబంధనలకు విరుద్ధంగా లక్షల రూపాయలలో లంచం తీసుకుని పోస్టులు వేశారన్న అభియోగాలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలి.ఏ.యూ మాజీ విసి ప్రసాద్ రెడ్డి పరిపాలన కాలంలో వివిధ హాస్టల్ లకు సరఫరా చేసే సరుకులకు సంబంధించి సెంట్రల్ పర్చేజింగ్ కమిటీ పేరిట నిబంధనలకు తిలోదకాలిచ్చి వెండర్స్ నుండి భారీ స్థాయిలో డబ్బులు వసూలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.ఏ.యూ లేడీస్ హాస్టల్ లో నిబంధనలకు విరుద్ధంగా స్టోర్ రూమ్ లో తమ సొంత బంధువులను నియమించుకొని ఆలస్యముగా హాస్టల్ కి వచ్చు విద్యార్థినుల నుండి ఫైన్లు వసూలు చేస్తూ తమ సొంత ఖాతాలకు జమ చేసుకుంటున్న ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలి. ఏ.యూ సైన్స్ మరియు టెక్నాలజీ కళాశాలలో నిబంధనలకు విరుద్ధంగా ప్రిన్సిపాల్ గా పదవీ విరమణ చేసిన ఆచార్యుడు శ్రీనివాస రావు గారిని నియమించి అసిస్టెంట్ ప్రిన్సిపాల్ కు నిబంధనలకు విరుద్ధం గా ప్రత్యేకంగా అకౌంట్ తెరిచి నిధులు దుర్విని యోగం పాల్పడటంతోపాటు, ఎటువంటి తప్పులు దొరకకుండా రికార్డులను చోరీ చేసి షార్ట్ సర్క్యూట్ అని చిత్తు కాగితాలను తగలబెట్టించిన ఆచార్యులు మరియు బోధ నేతల సిబ్బందిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.ఏ.యూ ఇంజనీరింగ్ ఆఫీస్ విభాగంలో సర్వీసులో ఉన్న ఇంజనీర్లను కాదని చీఫ్ ఇంజనీర్ పేరిట ఉండవలసిన అకౌంటును సూపరింటెండెంట్ పేరిట ఎకౌంటును మార్చి నిధుల దుర్వినియోగానికి పాల్పడిన రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ శంకర్రావును తక్షణమే అరెస్టు చేయాలి.ఏ.యూలో శానిటరీ మరియు బ్యూటిఫికేషన్ డీన్ గా మరియు అకాడమిక్ స్టాఫ్ కాలేజ్ డైరెక్టర్ గా పనిచేసి నిధులు దుర్వినియోగానికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి.ఏయూలో పదవీ విరమణ చేసిన ఆచార్యులకు సర్వీస్ అనంతరం పెన్షన్ రాకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడి వారిని నానా ఇబ్బందులకు గురిచేసిన ఏయూ మాజీ విసి ప్రసాద్ రెడ్డి చర్యలను నిలిపివేసి వారికి త్వరితగతిన పెన్షన్లు సెటిల్ చేయాలి.

ఏ.యూలో నిబంధనలకు విరుద్ధంగా అటవీ, పర్యావరణ మరియు వాల్టా చట్టాలకు వ్యతిరేకంగా భారీ స్థాయిలో వృక్ష సంపదను, సహజ సిద్ధంగా ఏర్పడిన మడ అడవులను, నీటి కుంటలను నాశనం చేసి నిబంధనలకు విరుద్ధంగా సిరిపురం కూడలిలో ఉన్న సి బి సి ఎన్ సి భూములలో ఉన్న బండరాళ్లను విశాఖపట్నం మాజీ ఎంపీ ఎంవీవి సత్యనారాయణ తో రహస్య ఒప్పందం చేసుకొని కోట్లాది రూపాయలు కమిషన్ గా దండుకొని ఏయూ ఇంజనీరింగ్ గ్రౌండ్ ను బండరాళ్లతో చదును చేసి భూగర్భ జలాలను భావితరాలకు అందకుండా చేసిన ఏయూ మాజీ విసి ప్రసాద్ రెడ్డి మరియు ఇతర అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి.

మాజీ వి.సి ప్రసాద్ రెడ్డి పరిపాలనలో విభాగా దిపతులుగా మరియు డీన్లుగా బాధ్యతలు నిర్వహించి వివిధ కళాశాల నుండి డబ్బులు వసూలు చేసిన ఆచార్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. పరిశోధకులు పరిశోధన గ్రంథాలను సబ్మిషన్ చేసే ప్రక్రియలో వసూలు చేస్తున్న ఫైన్ లను తక్షణమే నిలిపివేయాలి. యుజిసి నిబంధనలకు వ్యతిరేకంగా టిడిఆర్ హబ్ లో జరిపిన అక్రమ అడ్మిషన్లకు యదేచ్ఛ గా అనుమతులిచ్చి అక్రమాలకు పాల్పడిన అకడమిక్ అఫైర్స్ డీన్ పై వెంటనే తగు చర్యలు తీసుకోవాలి.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం పదవీ విరమణ చేసిన బోధన మరియు బోధనేతర ఉద్యోగులను తక్షణమే విధుల నుండి తొలగించాలి.ఆంధ్ర యూనివర్సిటీలో రెగ్యులర్ సీట్లను పెంచి సెల్ఫ్ ఫైనాన్స్ మరియు సెల్ఫ్ సపోర్టింగ్ సీట్లను గణనీయంగా తగ్గించి భారీ స్థాయిలో పెరిగిన ఫీజులను తగ్గించి పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులో ఉంచాలి. స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ లో గత ఐదేళ్లలో పెంచిన ఎనిమిది వందల శాతం (800%) ఫీజులను తక్షణమే తగ్గించాలి. ఆంధ్ర యూనివర్సిటీ పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ లో నిబంధనలకు విరుద్ధంగా ఇంటర్వ్యూలో సోషల్ వర్క్ విభాగానికి సంబంధించిన మహిళా ప్రొఫెసర్ దగ్గర పరిశోధన చేసిన ఒక స్కాలర్ ని ఆశ్రిత పక్షపాతంతో నియమించిన అక్రమ నియామ కాన్ని తక్షణమే రద్దు చేయాలి. ఏ.యు మాజీ విసి ప్రసాదరెడ్డి అక్రమాలపై తక్షణమే విచారణ జరిపి అతన్ని శిక్షించాలి. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ మండే సురేష్, యూనివర్సిటీ విద్యార్థులు మణికుమార్, వెంకటేష్, బ్రహ్మం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 87వ వార్డులో పార్లమెంట్ సభ్యుడు శ్రీ భరత్ జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం జగన్

### అధిక సంఖ్యలో పాల్గొన్న కూటమి కుటుంబ సభ్యులు






**గాజువాక పెన్ పవర్, జూలై29**

మహావిశాఖ నగరపాలక సంస్థ 87వ వార్డ్ పరిధి వడ్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పార్లమెంట్ సభ్యుడు ,గీతం సంస్థల అధినేత మతుకుమిల్లి భరత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం పాల్గొని ముందుగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, అనంతరం కూటమి కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఒక చదువుకున్న వ్యక్తి అని, విద్య,వైద్య పరంగా ఏ విధమైన సహాయం అయినా అందుబాటులో ఉండేవారని ప్రజలు ఆశీర్వదించి రాష్ట్రం లోనే అత్యధిక మెజార్టీతో పార్లమెంట్ సభ్యుడు గా గెలిపించారని అన్నారు .ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రాజన్ రాజ్, బిజెపి కో కన్వీనర్ లక్కరాజు సోమరాజు, సెక్రటరీ సత్తిబాబు, జిల్లా కార్యదర్శి కళ్లేపల్లి శ్రీనివాసవర్మ,సీనియర్ నాయకులు ద్రోణాద్రి అప్పలనాయుడు,జీవీ రమణ,డివీ సూరిబాబు,మహిళా అధ్యక్షురాలు భాగ్య లక్ష్మి,దాలయ్య, ఏటీయన్ మూర్తి,పోతల కృష్ణ, గండేపల్లి శ్రీను,గురవయ్య ,కళ్యాణ్ చక్రవర్తి,సాయి వర్మ,అప్పారావు మరియు కూటమి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## "రావణాపల్లి"అంగన్వాడి, సచివాలయ, ప్రాథమిక పాఠశాలతనిఖీలు...



**కొయ్యూరు పెన్ పవర్ జూలై 29:**

మండలంలోని రావణాపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను కొయ్యూరు ఎంపీడీవో లాలం సీతయ్య సోమవారం తనిఖీ చేశారు. ముందుగా ఆయన అక్కడ రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అంగన్వాడీల ద్వారా అందుతున్న సేవలను, గర్భిణీలకు బాలింతలకు అందుతున్న పౌష్టికాహారం లబ్ధిదారులకు సక్రమంగా అందించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. అనంతరం సచివాలయాన్ని సందర్శించారు. పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, సచివాలయ సిబ్బందికి రికార్డుల నిర్వహణ గురించి పలు సూచనలు చేశారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా పంచాయతీలో చేపడుతున్న శానిటేషన్ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ముమ్మరంగా క్లోరినేషన్, శానిటేషన్ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఆధార్ సర్వే, పెన్షన్ల పంపిణీ గురించి సచివాలయ సిబ్బందికి పలు సలహాలు, సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో అంగనవాడి సిబ్బంది, సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి రజిని, వీఆర్వో లక్ష్మి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## కౌలు రైతు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలి

### ఆర్బీకేల వద్ద తమ వివరాలను అందించాలి:ఏవో డీ.ఉమాదేవి

**కొయ్యూరు, పెన్ పవర్ జూలై 29**



కౌలు రైతుల కార్డుల కోసం కౌలు రైతులు ధరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి డీ.ఉమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన కౌలు రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రాల వద్ద తమ వివరాలను ధరఖాస్తు రూపంలో అందించాలని సూచించారు. సంబంధించిన వివరాలను ఫారం-1 లో నమోదు చేసి, గ్రామ రెవెన్యూ అధికారికి అందించాలని సూచించారు. ప్రతీ ఆర్బీకే పరిధిలో వారి అర్హతను బట్టి ఐదుగురు కౌలు రైతులను ఎంపిక చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు. కౌలుకు చేసే రైతులు అరెకరం నుంచి ఎంతైనా భూమి సాగు చేసుకోవచ్చని తెలిపారు. భూయజమానులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. కౌలు రైతు కార్డు పరిమితి 11 నెలలు ఉంటుందన్నారు. కౌలు రైతు కార్డు వల్ల పంటల బీమా పొందవచ్చన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయాలు చేయవచ్చని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారం పొందవచ్చన్నారు.

## రింతాడలో తాత్కాలిక ఆధార్ కేంద్రం ప్రారంభం

### సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 29**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ -1 సచివాలయంలో తాత్కాలిక ఆధార్ నమోదు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, ఉప సర్పంచ్ మడపల సోమేష్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాత్కాలిక ఆధార్ నమోదు కేంద్రంలో ఆధార్ స్పెషల్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆధార్ నమోదు తప్పనిసరి కావటంతో ఆధార్ ప్రత్యేక డ్రైవ్ చేయబడుతున్నట్లు వివరించారు. ఈ తాత్కాలిక ఆధార్ కేంద్రం వద్ద ఆధార్ అప్డేట్, ఆధార్ కార్డులో చేర్పులు,మార్పులు,సవరణలు, జిల్లా మార్పు, మొబైల్ నెంబర్ లింక్ వంటి తదితర ఆధార్ సర్వీసులు అందించటం జరుగుతుందని తెలిపారు. ఆధార్ నమోదు కేంద్రాన్ని పరిసర ప్రాంత గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిడిఓ సెక్రెటరీ అరుణ్ కుమార్, గ్రేడ్ 5 సెక్రెటరీ సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యానవనం

# గిరి గ్రామాలలో ఆనందం

### నేడు సిల్వర్ మొక్కలు పంపిణీ చేసిన ఎంపీపీ ఎంపీడీవో

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 29**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో సుమారు ఎనిమిది వందల ఎకరాల భూమిలో ఉద్యానవన లు వేయటానికి రైతులు మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం వారికి దరఖాస్తులు చేసుకున్నారు. అందులో సోమవారం సుమారు 40 ఎకరాలకు 29 వేల సిల్వర్ మొక్కలను వంచులా పంచాయితీ కొడిసింగి గ్రామంలో లబ్ధిదారులకు ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు స్థానిక సర్పంచ్ చేతులమీదుగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మరో వారం రోజులలో మిగిలిన మొక్కలన్నీ లబ్ధిదారులకు అందించటం జరుగుతుందని తెలిపారు. మొక్కలు నాటుకున్న లబ్ధిదారులకు మూడు సంవత్సరాల పాటు నిర్వహణ ఖర్చులతో ప్రోత్సహాన్ని ఇస్తామని, లబ్ధిదారులందరూ జాగ్రత్తగా మొక్కలు





పెంచుకోవాలని తెలిపారు. మొక్కల పెంపకంలో వచ్చే సమస్యలను అధిగమించేందుకు హార్టికల్చర్ అసిస్టెంట్ లను ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యానవన సిబ్బందిని సంప్రదిస్తే సాంకేతిక పరంగా సహాయం చేస్తారని తెలిపారు. ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ ఉద్యానవన పంటల ద్వారా గిరిజన గ్రామాలలో జీవన విధానం మెరుగుపడుతుందని ఇంకా ఎవరికైనా మొక్కలు పెంపకంలో శ్రద్ధ ఉంటే ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోత దేవుడు, సర్పంచ్ వనపల కాసులమ్మ, ఎంపీటీసీ జోరంగి సరస్వతి, ఎన్ఆర్ఈజీఎస్ పిఎస్ఓ చల్లంగి రాంప్రసాద్, పంచాయతీ సెక్రెటరీ రాజేశ్వరి, టిపి శివమూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్లు కాంతారావు వెంకటరావు, కూటమి నాయకులు, వైసిపి నాయకులు వనపల రాజేష్, గెమ్మెల జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు తేదీ పొడిగింపు

**అరకు పార్లమెంట్ వర్కింగ్ కమిటీ సభ్యుడు గొర్లె వీర వెంకట్**



గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జులై 29

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదును జనసేన పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు క్రియాశీలక సభ్యత్వాల నమోదు ప్రక్రియ గడువును ఆగస్టు 5వ తారీఖు వరకు పెంచటం జరిగిందని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ వర్కింగ్ కమిటీ సభ్యులు గొర్లె వీర వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ యొక్క ఆదేశాల మేరకు అరకు పార్లమెంట్ అధ్యక్షులు పాడేరు జనసేన ఇంచార్జ్ వంపురి గంగులయ్య సూచనలతో ఆగస్టు 5వ తారీఖు వరకు గూడెం కొత్తవీధి మండలంలో విస్తృతంగా క్రియాశీలక సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం పొందటం ఒక గౌరవమని, కుటుంబానికి భరోసా అని తెలిపారు. అధిక సంఖ్యలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయటానికి జన సైనికులు కృషి చేయాలని కోరారు.

# ఉపాధ్యాయులు సక్రమ విద్యా బోధన అందించాలి!

**ఎంపీపీ బోయిన కుమారి**



గూడెం కొత్తవీధి,పెన్ పవర్ జులై 29

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలని గూడెం కొత్త వీధి మండల ఎంపీపీ బోయిన కుమారి అన్నారు.గూడెం కొత్త వీధి మండలంలోని ఏబులం కొడిసింగి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సోమవారం తనిఖీ చేశారు.విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సౌకర్యాలు సకాలంలో అందించాలని విద్యా బోధన మెరుగుపడే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బోయినకుమారి కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జోరంగి సరస్వతి,మండల పరిషత్ వైస్ ఎంపీపిలు ఆనందు,దేవుడు వైసిపి నాయకుడు రాజేష్, వెంకట్,జోగిరాజు, నడిపి పడాల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి నిర్మాణం కారణంగా ఇరుకుగా తయారైన ఎర్ర బొమ్మల,రహదారి ముఖద్వారాన్ని వెడల్పు చేయండి

**ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సత్తిబాబు**

చింతపల్లి :జులై 29 పెన్ పవర్

ఎర్ర బొమ్మల ప్రధాన రహదారి సమస్యను పరిష్కరించాలని ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు సెగ్గె సత్తిబాబు అన్నారు. తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బేరా సత్యనారాయణ తో కలసి పెద్ద గెడ్డ సమీప ఎర్రబొమ్మల ప్రధాన రహదారి ముఖ ద్వారం వద్ద సోమవారం ఆయన మాట్లాడుతూ ఎర్ర బొమ్మల పంచాయతీలోని 19 గ్రామాలతో పాటు ఈ పంచాయతీని ఆనుకుని ఉన్న కొమ్మంగి, గొందిపాకల పంచాయతీలకు చెందిన పలు గ్రామాలతో పాటు ఎర్ర బంధ, శరబన్నపాలెం మీదుగా కేడీపేట వెళ్లేందుకు అనుకూలంగా ఉండే ప్రధాన రహదారి ముఖద్వారం జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా ఇరుకుగా ఏర్పడిందని దీనివలన ఈ మార్గంలో ఆర్టీసీ బస్సు సర్వీస్ తిరిగే అవకాశాలు సన్నగిల్లే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే ఎర్రబొమ్మల పంచాయతీకి సంబంధించి పెద్దగెడ్డ నుండి సాడిక గ్రామం మీదుగా ఎర్ర బొమ్మల వరకు ఉన్న ప్రధాన రహదారి అధ్వన్నంగా మారడం వలన ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, గోరు చుట్టుపై రోకలి పోటు అన్న చందంగా జాతీయ రహదారి పనుల వలన ఆర్టీసీ బస్సు తిరగవలసిన ముఖద్వారం వద్ద రహదారిని ఇరుకుగా చేయడం వలన మరిన్ని ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనుల గుత్తేదారు ఇటువంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఎర్ర బొమ్మల వెళ్లే రహదారి ముఖ ద్వారం వద్ద రహదారిని వెడల్పు చేయాలని, అదే క్రమంలో పాలకులు, అధికారులు స్పందించి పెద్ద గెడ్డ నుంచి సాడిక మీదుగా ఎర్ర బొమ్మల వరకు అధ్వన్నంగా ఉన్న ప్రధాన రహదారిని మరమ్మత్తులు చేసి ఆర్టీసీ సర్వీసు తిరిగే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. వారితోపాటు ఎర్రబొమ్మల గ్రామస్తులు సాదిక్ పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి మీకోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రతి సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి.**
**సమస్యల పరిష్కారానికి సత్వర కృషి చేయాలి.**
**ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలి.**
**కొమరోలు తాసిల్దార్ మల్లికార్జున్ నాయుడు.**






కొమరోలు పెన్ పవర్ జూలై 29

కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న మీ కోసం కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొమరోలు తాసిల్దారు మల్లికార్జున నాయుడు పేర్కొన్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ సందర్భంగా ఈ రెండు అర్జీలు అందాయని, వాటిల్లో ఒకటి కొమరోలు లో ఆర్టీసీకి కేటాయించిన బస్టాండ్ స్థలాన్ని కొందరు ఆక్రమించుకొని కాంప్లెక్స్ లో నిర్మించారని ,వెంటనే చర్యలు తీసుకుని అక్రమ కట్టడాలను తొలగించి ఆర్టీసీ బస్సులకు, ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని పేర్కొంటూ చలిచీమల రామయ్య అర్జీ అందజేశారని ఆయన తెలిపారు. కొమరోలు మండలం రాజుపాలెం నకు చెందిన రహీమున్నిసా బీబి అర్జీ అందజేస్తూ తన పొలాన్ని ఆన్లైన్ చేసి పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారని తాసిల్దార్ చెప్పారు .కాగా తాసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న మీ కోసం కార్యక్రమానికి మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రజలు అందజేస్తున్న అర్జీలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు,. ప్రజా సమస్యలను పరిష్కరించి వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు , ప్రభుత్వ ఆశయాన్ని అమలు చేసేందుకు మండలంలోని అన్ని శాఖల అధికారులు తోడ్పాటు అందించాలని ఆయన కోరారు .ఆ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు

# బస్సు సౌకర్యం కల్పించండి

**రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యం రాధాకృష్ణ**



చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 29

రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా మాత్రమే మహిళా ఉచిత బస్సు ప్రయాణ హామీ లక్ష్యం నెరవేరుతుందని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యం రాధాకృష్ణ అన్నారు. ఎన్నికల సమయంలో తెలుగు దేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రకటించిన మేనిఫెస్టో లో ప్రధానమైన దైన మహిళల ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమం ద్వారా మహిళలకు ముఖ్యంగా చిన్న ఉద్యోగులు,చేతి వృత్తులు, చిరు వ్యాపారాలు, పారిశ్రామిక కూలీలుగా జీవనం సాగించే వారికి ఈ పథకం సహాయకారి అవుతుందని భావిస్తున్నారని అన్నారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ పథకాల పట్ల ఆకర్షితులై కూటమికి మూకుమ్మడిగా ఓట్లు వేసి గెలిపించిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని గెలిపించిన మహిళలకు ఎటువంటి ఆంక్షలు పెట్టకుండా ఈ రెండు పథకాలు విజయవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు ప్రయాణం కేవలం పల్లె వెలుగు బస్సులు లోనే కాకుండా సెమీ లగ్జరీ, లగ్జరీ బస్సులలో కూడా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఉచిత గ్యాస్ సిలిండర్లు కూడా కేవలం మూడు ప్రధాన పండుగల సమయంలో మాత్రమే ఇస్తారనే ప్రచారం నిజం కాదని చెప్పి మహిళల్లో ఉన్న అనుమానాలు నివృత్తి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీదనే ఉందని రాధాకృష్ణ అన్నారు.హారతులు పట్టిన మహిళలను నిరాశ పరచకుండా వీలైనంత త్వరగా రెండు పథకాలతో పాటు సూపర్ సిక్స్ లోని అన్ని హామీలు నెరవేర్చి ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ విభాగం కార్యదర్శి షేక్ నసురుద్దీన్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాటూరి కోటేశ్వరరావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్, మైనారిటీ సెల్ పట్టణ కార్యదర్శి షేక్ ఉమర్ అలీ, యువజన కాంగ్రెస్ నాయకులు జొన్నల రాజశేఖరరెడ్డి షేక్ సుబాని, తదితరులు పాల్గొన్నారు.

# శివ ప్రియ నగర్ ప్లాట్ల యాజమానులకు న్యాయం చేస్తాము - ప్రత్తిపాటి



చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 29

గత 3 దశాబ్దాలుగా పలు సమస్యలతో సతమతమవుతున్న శివప్రియ నగర్ ప్లాట్ల యాజమానుల ఇబ్బందులను అన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తానని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.సోమవారం శివప్రియ నగర్ ప్లాట్ల యాజమానులు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని వారి నివాసంలో కలిసి వారి సమస్యలు విన్నవించుకోవడం జరిగింది. ప్లాట్లకు వేసిన రోడ్లను పలువురు ఆక్రమించడం జరిగిందని, పట్టణంలో మురుగు నీరు కుప్పగంజి వాగుకు వెళ్ళే మార్గం మూసుకుపోవడంతో , ప్లాట్లలో మురుగు నీరు నిలిచిపోయిందని, కొందరు ప్లాట్ల యాజమానులు జంగిల్ క్లియరెన్స్ చేసుకోకపోవడంతో పాములు తిరుగుతున్నాయని, ప్లాట్ల నంబర్లు మార్చి అక్రమ రిజిస్ట్రేషన్ల కు కొందరు పాల్పడుతున్నారని ప్రత్తిపాటి పుల్లారావు కు వివరించారు. కొద్ది రోజుల వ్యవధిలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని వారికి ప్రత్తిపాటి హామీ ఇవ్వడంతో ప్లాట్ల యాజమానులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

# క్రికెట్ పోటీల్లో సెమీ ఫైనల్స్‌కు చేరిన వి.యన్.జి.హై స్కూల్ విద్యార్థులు



స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,29

ప్రకాశం జిల్లా ఒంగోలులోని స్థానిక నెల్లూరు బస్టాండ్ డి.ఆర్.ఆర్.ఎం. మున్సిపల్ స్కూల్ మైదానంలో గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న స్వాతంత్ర దినోత్సవ స్కూల్ లెవెల్ క్రికెట్ ఫుట్ బాల్ క్రీడా పోటీలు ఉత్సాహ భరిత వాతావరణంలో జరుగుతున్నాయి. క్రికెట్ పోటీలలో వి ఎన్ జి హై స్కూల్ సంతపేట విద్యార్థులు డి ఆర్ ఆర్ ఎం మున్సిపల్ హై స్కూల్ విద్యార్థుల మీద భారీ విజయం సాధించారు. వి ఎన్.జి. విద్యార్థులు ఫైనల్స్ కు చేరినట్లు ఆర్గనైజర్ చిక్కాల కిరణ్ కుమార్ తెలియజేశారు. వి ఎం జి హై స్కూల్ ప్లేయర్ నిఖిల్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ఆటలు పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జయ సింహా రెడ్డి జన్మదిన వేడుకలు

**షేక్ హాజీ గౌస్ జయ సింహాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు**



పెన్ పవర్ పామూరు జూలై 29



పట్టణంలోని ప్రాథమిక ఉర్దూ పాఠశాల నందు సోమవారం ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తనయుడు జయ సింహారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినా షేక్ హాజీ గౌస్ . ఈ సందర్భంగా హాజీ గౌస్ మాట్లాడుతూ జయ సింహా రెడ్డి కు ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. అనంతరం ప్రాథమిక ఉర్దూ పాఠశాల నందు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పిల్లలకు వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌస్ బాషా, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఖాజా రహమతుల్లా, చిన్న హజరత్, కోడిగుంపల నాయిబ్ రసూల్ , డోలా శేషు, ఆర్ఆర్ రఫీ, పత్తు మస్తాన్, అస్లీమ్, ఖజా రంతుల్లా, మాచర్ల రహిమాన్, జిలాని, నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి గట్టి కృషి చేస్తాం

**మర్రిపూడి తెలుగుదేశం నాయకులు**

పొదిలి, పెన్ పవర్ జూలై 29

మండల కేంద్రమైన మర్రిపూడి గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి గట్టి కృషి చేస్తామని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చే రెడ్డి నర్సారెడ్డి, రాష్ట్ర రైతు కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు జి హనుమారెడ్డిలు హామీ ఇచ్చారు సోమవారం నాడు అక్కడి పాఠశాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన తిధి భోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు విద్యాభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతనిస్తున్నాయన్నారు పాఠశాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు, అదనపు గదుల నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ, టిడిపి సీనియర్ నాయకులు సిహెచ్ నర్సారెడ్డి, బీసీ నాయకులు కే మోహన్ రావు, ఎస్సీ విభాగం నాయకులు కే జాన్, కే రూబెన్, జి కోటయ్య, జి రామయ్య, ఎన్ నరసయ్య తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించిన

# ఎస్.డి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాదిగాని గురు నాథం

**జాతీయస్థాయిలో చీరాల కీర్తి ప్రతిష్టలు పెంచిన నేత**

చీరాల, జూలై 29,పెన్ పవర్

వైసీపీ అధినేత జగన్ చేపట్టిన ధర్నా కు మించిన స్పందన, ఎన్డీఏ కూటమికి మద్దతుగా, సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మాదిగాని గురునా థం చేపట్టిన ఆందోళన, ధర్నా కార్యక్రమాలు, విజయవంతం కావడం చాలా ఆనందంగా ఉం దని, ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతిని ధి, ఆంధ్ర ప్రదేశ్ విశ్వబ్రాహ్మణ రాజకీయ చైతన్య వేదిక అధ్య క్షులు, తెలుగుదేశం పార్టీ సీని యర్ నేత పట్నాల హరిబాబు విశ్వకర్మ హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అకృత్యాలను ఎండగట్టి, రాజ్య సభ సభ్యునిగా ఉన్న విజయ సాయిరెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఢిల్లీలో రాష్ట్రపతికి, రాజ్యసభ చైర్మన్ కు, వినతి ప త్రాలు అందించి,విజయవంతం గా తిరిగి వచ్చిన మాదిగాని గురునాథంకు, నేతలు అభినం దనలు తెలిపారు.సోషల్ డెమో క్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు అయిన మాదిగాని గురునాథం చీరాల వాసి కావడంతో, జాతీ యస్థాయిలో చీరాలకు కీర్తి ప్రతిష్టలు పెంచారని, చీరాల ప్రాంతవాసులు అభినందిస్తు న్నారు. విజయవాడలో ఏర్పా టు చేసినకార్యక్రమంలో, పట్నా ల హరిబాబు ఆధ్వర్యంలో,



మాదిగాని గురునాథం, మాజీ కార్పొరేటర్ నరసింహ చౌదరి లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎన్ డిఏ కూట మి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.